సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 17 - ఆదివారం 23 ఏప్రిల్ 2017 సంపుటి : 2 సంచిక 30 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...

పౌరులు- చట్టాలు

వివరాలు 2లో...


ఘనంగా పద్మ అవార్డుల ప్రదానం

వివరాలు 4లో...


శరీరానికి అలోవెరా పూతలు

వివరాలు 7లో...

ఎండిన గోదావరి

వివరాలు 8లో...

ప్రపంచ శాంతికి క్రీస్తు మార్గమే శరణ్యం

## టీటీడీ ఛైర్మన్ పదవి కోసం

# తెలుగు తమ్ముళ్ల పోటీ



**రాజధాని వార్తలు డెస్క్ :** టీటీడీ ఛైర్మన్ గిరీకోసం తెలుగుతమ్ముళ్లు పోటీ పడుతున్నారు. ప్రస్తుతం ఆ పదవిలో చదలవాడ కృష్ణమూర్తి ఉన్నారు. ఆయన పదవీ కాలం ప్రస్తుతం పూర్తి కాబోతోంది. త్వరలో కొత్త బోర్డు నియామకం జరగాల్సి ఉంది. అయితే ఈసారి ఛైర్మన్ గిరీని దక్కించుకోవడానికి తెలుగుదేశానికి చెందిన సీనియర్లు ఒత్తిడి తెస్తున్నట్లుగా అమరావతిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కేబినెట్ పదవికంటె టీటీడీ ఛైర్మన్ గిరీ దక్కితే చాలునని అనుకునే వారు నాయకుల్లో చాలా మందే ఉంటారు. అలాంటి వారి మధ్య ఇప్పుడు పోటీ హైలెవల్లో నడుస్తోంది. ప్రధానంగా కేంద్ర మంత్రి పదవిని ఆశించి ఢీలాపడ్డ ఎంపీ మురళీ మోహన్, నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు, గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఈ పదవిని దక్కించుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

వీరిలో నరసరావుపేట ఎంపీ రాయపాటికి కొన్ని దశాబ్దాలుగా టీటీడీ ఛైర్మన్ పదవి మీద ఆశ ఉంది. గతంలో తాను కాంగ్రెస్ లో ఉన్నప్పుడు కూడా ఆయన పలుమార్లు దీనికోసం ప్రయత్నించి భంగపడ్డారు. తెదేపాలోకి ఫిరాయించాక.. ఎటూ కేంద్రమంత్రి పదవిని ఇప్పించమని అడిగేంత సీన్ లేదు గనుక.. టీటీడీ ఛైర్మన్ పోస్టుకోసం పెద్దస్థాయిలోనే ఒత్తిడి చేస్తున్నారట. ఒక్కసారైనా టీటీడీ ఛైర్మన్ గా చేయడం తన జీవితాశయం అని చెప్పుకుంటున్నారట. అలాగే సినీనటుడు మురళీమోహన్ కూడా గట్టిగానే పట్టుపడుతున్నారట. వీరితో ముద్దును కూడా కలుపుకుంటే వీరంతా ఒకే వర్గానికి చెందిన వారే కావడం విశేషం. అయితే మరో ట్విస్టు ఏంటంటే.. ఇదే కులం నుంచి ఇంకా అనేక మంది కూడా చంద్రబాబు ను అడుగుతున్నారు గానీ.. ప్రధానంగా ఈ మూడు పేర్లే వినిపిస్తున్నాయి.

చంద్రబాబు ఎవరి పట్ల మొగ్గుతారో ఇప్పటివరకు క్లారిటీలేదు. పార్టీ వర్గాల్లో మాత్రం వీరి ప్రయత్నాలపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. మురళీమోహన్ పార్టీ కోసం పెద్దగా పాటు పడింది ఏమీ లేదని , అలాగే రాయపాటికి పదవి ఇస్తే.. సరిగ్గా ఎన్నికల ముందు ఇతర పార్టీల నుంచి ఫిరాయించి వచ్చిన వారికి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారనే అపకీర్తిని మరింతగా మూటగట్టుకోవాల్సి వస్తుందని పలువురు అంటున్నారట. అంతో ఇంతో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో దురద ృష్టం వెక్కిరించిన గాలి ముద్దు కృష్ణమ నాయుడికే మొగ్గు ఉండవచ్చునని అంటున్నారు. స్థానికంగా చిత్తూరు జిల్లాకు చెందిన నేత కావడం, సీనియర్ గా పార్టీ ప్రతి పక్షంలో ఉన్న కాలంలో.. అధికార పక్షాల మీద విమర్శలు గుప్పించడంలో ఎడాపెడా దూకుడును ప్రదర్శిస్తూ పార్టీకి అండగా నిలవడం వంటివి గాలికి ప్లస్ పాయింట్స్ గా చెబుతున్నారు. అలాగే.. వయసు మీద పడిన నేపథ్యాన్ని కూడా ద ృష్టిలో ఉంచుకుని , చంద్రబాబు గాలి కి పదవి కట్టబెట్టవచ్చునని అనుకుంటున్నారు. ఇంతకీ ఏడుకొండలవాని దయ ఎవరిమీద ఉందో తెలుసుకోవడానికి కొద్దిరోజులు చాలు..

## ఏపీ ఐఏఎస్‌లలో ముసలం

### ఐఏఎస్‌లలో ఉత్తరాది, దక్షిణాది ఫీలింగ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐఏఎస్ కేడర్ అధికారులు రెండు వర్గాలుగా చీలి పోయారు. రాష్ట్రంలోని వివిధ కేడర్‌లకు చెందిన ఐఏఎస్‌ల బదిలీలు జరగనుండటంతో కొన్ని పోస్టులను తమకు ఇవ్వాలంటే.. తమకే ఇవ్వాలని ఉత్తరాది, దక్షిణాదికి చెందిన అధికారులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఈవో పోస్టింగ్ కోసం ఉత్తరాది, దక్షిణాది అధికారుల మధ్య తీవ్ర పోటి నెలకొన్నట్లు తెలిసింది.ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ఉన్న ఏకే సింఘల్ టీటీడీ ఈవో పోస్టు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టడంతో ఈ చిచ్చు రాజుకుంది. ఉత్తరాది వ్యక్తయిన సింఘల్‌కు టీటీడీ ఈవో పోస్టు ఇవ్వొద్దని, ఈవో పోస్టుకు తన పేరును పరిశీలించాలని జవహర్‌రెడ్డి కోరినట్లు తెలిసింది. కొందరు ముఖ్య అధికారులు ఏకే సింఘల్‌కు మద్దతిస్తున్నారంటూ జవహర్ రెడ్డి అభ్యంతరం కూడా వ్యక్తం చేశారని సమాచారం. ఇదిలావుండగా.. ఈవో పోస్టుకు దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జేఎస్‌వీ ప్రసాద్ పేరు తాజాగా తెరపైకి వచ్చింది.

## సీఎం సమయం ఇవ్వడంలేదు

### ఎంపీ శివప్రసాద్



**తిరుపతి:** ఎంపీ శివప్రసాద్ సంచలన వ్యాఖ్యలతో చిత్తూరు రాజకీయాల్లో పెను రాజీకీయమార్పులు చోటు చేసుకుంటాయని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. శుక్రవారం భావోద్వేగంతో ఎస్సీల మధ్య ఉన్న విషయాలు చెప్పాను. సీఎంతో ఇది చెప్పడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నించాను. అటు పార్టీ వైపు.. ఇటు కమ్యునిటీ వైపు చాలా సమస్యలున్నాయి. ఇవన్నీ మాట్లాడాలంటే సీఎం చంద్రబాబు నాకు సమయం ఇవ్వడం లేదు. ఢిల్లీలో కలుద్దామంటే టైం ఉండదు.. విజయవాడకు పోతే భుజం తట్టేసి వెళ్లిపోతున్నారు. ఒకరోజు వర్క్ షాప్‌లో ఆయన ముందే నేను పడ్డాను. ఆయన చూసి ఏం ప్రసాద్ అని కూడా అన్నారు. మరుసటి రోజు నేను ఆయన ఇంటికి వెళ్లి 7 గంటల నుంచి 9.30 వరకు వెయిట్ చేశాను. ముగ్గురే ముగ్గురున్నారు. అయినా ఏ మాత్రం ఒక్క సెకెండ్ కూడా నిలబడి మాట్లాడకుండా సతీష్ చంద్రను కలు అని చెప్పి కారు ఎక్కేసి వెళ్లిపోయారు. ఆయన మీద మేము అభిమానంతో ఉంటే ఆయనేమో మాకు టైం ఇవ్వడం లేదు. సమైఖ్యాంధ్ర ఉద్యమంలో నలుగురు ఎంపీలం ఎంత కష్టపడ్డాం.. అదంతా ఎవరి కోసం చేశాం? టీడీపీ అధికారంలోకి రావడానికి మేము చేసిన కృషి కారణం కాదా? సోనియా గాంధీని మేము ఎంత అన్‌పాపులర్ చేశాం.. ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో ఎంత సూర్తేని రగిలించాం.. మరి మా కష్టం ఏమైపోయింది? ఢిల్లీ మాజీ సీఎం షీలాదీక్షిత్ కొడుకు అప్పుడు నన్ను చంపేస్తానన్నాడు. చంపినా నీవల్ల కాదయ్య.. నువ్వు మమ్మల్ని చంపలేవ్ అని ఛాలెంజ్ చేశాం." అంటూ ఎంపీ శివప్రసాద్ తన కష్టాన్ని గుర్తు చేశారు.

## శ్రీనగర్‌లో ఫరూక్ అబ్దుల్లా విజయం



**శ్రీనగర్:** జమ్ము కశ్మీర్‌లో శ్రీనగర్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా విజయం సాధించారు. అబ్దుల్లా తన సమీప ప్రత్యర్థి, అధికార పీడీపీ అభ్యర్థి నాజిర్ అహ్మద్‌ఖాన్‌ను 10 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. కౌటింగ్ ప్రారంభం నుంచి ముందంజలో ఉన్న అబ్దుల్లా అదే జోరు కొనసాగించి విజయకేతనం ఎగురవేశారు. హిజ్బుల్ ముజాహిద్దీన్ కమాండర్ బుర్హాన్ వనీ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా పీడీపీ నేత తారిఖ్ హమీద్ శ్రీనగర్ ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నెల తొమ్మిదో తేదీన జరిగిన ఈ ఉపఎన్నికలో మొత్తం తొమ్మిదిమంది అభర్థులు పోటీపడ్డారు. వేర్పాటువాదులు ఎన్నికల బహిష్కరణకు పిలుపునివ్వడంతో కేవలం 7శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఎన్నికల సందరరేగా భారీగా హింస చెలరేగడంతో అధికారులు ఏప్రిల్ 13న 38 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. కౌంటింగ్ కోసం ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

# దేశంలో ప్రధమ అద్దాల ట్రైన్

- ఆదివారం సురేష్‌ప్రభ ద్వారా వీడియోకానారేన్స్‌లో ప్రారంభం
- 16న ప్రయోగాత్మకంగా పట్టాలపైకి బోగీ



**అరకు :**

అరకు అందాలను అద్దాల కోచ్ నుంచి చూసే అవకాశం ఆదివారం నుంచి నెరవేరనుంది. రెండు బోగీలతో దాదాపు 80 మంది ఒకే సారి కూర్చొని అరకు అందాలను తనివితీరా ఆస్వాదించవచ్చు. దీనికోసం రూ. .2 కోట్లు ఖర్చుపెట్టారు. రైల్వేమంత్రి సురేష్‌ప్రభు ఉదయం 10 గంటలకు వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా దీన్ని ప్రారంభిస్తారు. ఈ ప్రత్యేక రైలుకు రెండే బోగీలుంటాయి. ముందు ఇంజిన్.. ఆ తర్వాత వరసగా రెండు బోగీలు.. ప్రయాణికులు కూర్చోవడంతో పాటు.. లోయలు, అందాలు వచ్చినప్పుడు లేచి బోగీలోని ఓ పక్కగా వచ్చి నుంచుని చూసేందుకు వీలుగా అమరికలు ఏర్పాటుచేశారు. ఇందుకోసం రైలులో ఓ చివర ప్రత్యేక లాంజ్‌ను డిజైన్ చేశారు. ఇలాంటి ఎన్నో ప్రత్యేకతలకు అరకు అద్దాల రైలు వేదిక కాబోతోంది. రైల్వే యంత్రాంగం దీనికి విస్టోడామ్ అనే పేరుతో పిలుస్తోంది. చుట్టూ ఎటుచూసిన అందాలు కనిపించేలా అద్దాలు.. ఆకాశ అందాలు చూసేందుకు వీలుగా బోగీ పైకప్పున కూడా అద్దాల్ని అమర్చారు. విలాసవంతమైన యాత్రకు ఈ రైలు సిద్ధమవుతోంది. విశాఖ-అరకు మధ్య నడిచే ఈ రైలుకు రెండు బోగీల్ని చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో డిజైన్ చేయించి తయారు చేయించారు. ఈ మధ్యే హంగుల్ని పూర్తిచేసుకున్న ఈ రెండు కోచ్‌ల్లో ఒకటి పూర్తిగా ముస్తాబై.. శుక్రవారం రాత్రి చెన్నై మీదుగా వస్తున్న త్రివేంద్రం-షాలిమార్ రైలుకు అనుసంధానమై విశాఖ చేరుకుంది. మరో బోగీ 20 రోజుల తర్వాత ముస్తాబై ఇక్కడికి రానుంది. ఈ తరహా ప్రత్యేక రైలును రైల్వేశాఖ రూపొందించడం ఇదే తొలిసారి. దీంతో ఇది చరిత్రలో నిలిచిపోనుందని నిపుణులు చెబుతున్నారు.చెన్నైలో మొత్తం 4 బోగీల్ని తయారుచేయగా.. అందులో రెండు కాశ్మీరుకు కేటాయించారు. తొలిగా విశాఖనుంచి ప్రయోగాత్మకంగా నడిపిస్తున్నారు. అయితే ఈ రైలును ప్రయాణికులకు ఎప్పుడు అనుమతిస్తారనేది త్వరలో వెల్లడిస్తారు.

### అద్దాల బోగీల ప్రత్యేకతలు ఇవి..

రైలులో అటు ఇటు రెండేసి విలాసవంతమైన కుర్చీల్ని అనుసంధానం చేశారు. వీటి మధ్య నడిచే దారి ఉంటుంది. ప్రయాణికులు తమ సౌకర్యం కోసం సీట్లను వాలుగా చేసుకునే వీలుతో పాటు తన పక్కనున్న ప్రయాణికుడితో కలిసి గుండ్రంగా తిరిగే సౌకర్యం అన్ని కుర్చీలకూ ఉంటుంది. ప్రయాణికులకు సంబంధించిన బ్యాగులన్నీ కుర్చీలపక్కన కాకుండా.. బోగీ ఒక చివర్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ర్యాకుల్లో అమర్చుకోవచ్చు. అదే బోగీకి మరో చివర ప్రత్యేక లాంజ్ ఏర్పాటుచేశారు. ప్రయాణికులు ఇక్కడ నుంచుని కూడా అందాల్ని వీక్షించవచ్చు. ఇలా చూడటానికి బోగీ చివర్లో పెద్ద అద్దాలుంటాయి. విలాసవంతమైన ఈ బోగీల్లో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థ కూడా ఉంది. అంటే.. రైలును జీపీఎస్‌కు అనుసంధానించడంతో అరకు, విశాఖ రాకముందే.. మీరు దిగాల్సిన స్టేషన్ వచ్చేస్తోంది అంటూ మాటలు వినిపిస్తాయి. ఇదంతా ఆటోమేటిక్‌గా జరిగిపోతుంటుంది.

- ప్రయాణికుల రక్షణ నిమిత్తం హెచ్‌డీ వీడియోలు తీసే సీసీ కెమెరాల్ని ఇందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.
- అత్యాధునిక మరుగుదొడ్లని ఇందులో చూడొచ్చు. కింది భాగంలో పూర్తిగా టైల్స్‌తో కప్పి ఉంచారు.
- బోగీల్లో ఎల్‌ఈడీ స్క్రీన్‌లను కూడా అమర్చారు. వీటి ద్వారా పర్యాటక సందేశాలతో పాటు ప్రకటనలు, ఇతర వివరాల్ని ప్రదర్శిస్తూ ఉంటారు.
- బోగీలు పూర్తిగా ఎల్‌ఈడీ ద్వారా అలంకరించారు. వెలుతురు కళ్లకు ఏమాత్రం ఇబ్బందిగా ఉండకుండా టెక్నాలజీని వాడినట్లు అధికారులు చెబుతున్నారు.
- ఈ రైలును పూర్తిస్థాయి ఎయిర్ కండిషన్‌గా మార్చారు. ఎండలో ప్రయాణించాల్సి వచ్చినప్పుడు ఇందుకు తగ్గ ఏర్పాట్లూ ఇందులో ఉన్నాయి.



# వెండి, బంగారం ధరలు పైపైకి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక అనిశ్చితి నేపథ్యంలో ఈ విలువైన లోహానికి డిమాండ్ పుంజుకుంది. బులియన్ మార్కెట్‌లో దేశీయంగా పసిడి ధరలు మళ్లీ రూ.30వేల స్థాయికి వైపు కదులుతున్నాయి.గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లో బంగారం జిగేల్‌మంటుండటంతో దేశీయంగానూ ఆ ప్రభావం పడింది. స్తానిక బంగారం వర్తకుల డిమాండ్ దీనికి తోడవ్వడంతో దేశీయంగా పది గ్రా. బంగారం ధర రూ. 29,950 స్థాయిని తాకింది. మరో విలువైన మెటల్ వెండి కూడా ఇదే బాటలో పయనిస్తోంది. కిలో వెండి ధర రూ.100 లాభపడి రూ.43వేల వద్ద స్థిరంగా ఉంది. వివాహ సీజన్, స్థానిక రీటైల్ వ్యాపారస్తుల డిమాండ్ కారణంగా బంగారం ధరలు, పరిశ్రమదారులు, నాణేల ఉత్పత్తిదారుల డిమాండ్ నేపథ్యంలో వెండి ధరలు పైకి ఎగబాకుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.శనివారం దేశరాజధానిలో 99.9 శాతం స్వఛతే, 99.5 శాతం స్వఛతే కలిగిన బంగారం 10 గ్రాముల ధరలు వరుసగా రూ రూ.29,950 , రూ 29,800గా నమోదయ్యాయి. గత నాలుగు రోజులలో రూ.660లు లాభపడింది. అయితే, సావరీన్ ఎనిమిది గ్రాముల బంగారం ధర రూ.24,500 వద్ద స్థిరంగా ఉంది. అటు ఏంసీఎక్స్ మార్కెట్ లో పుత్తడి పది గ్రా. 193 లాభపడి రూ. 29,422 వద్ద ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఔన్సుబంగారం 0.09 శాతం 1,287.80 డాలర్లు పలుకుతోంది. గురువారం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో ఔన్స్(31.1 గ్రాములు) బంగారం 0.8 శాతం(10 డాలర్లు) పెరిగి 1,288 డాలర్లను అధిగమించింది.







సమ్మర్ కోచింగ్

రాజధాని వార్తలు

రాయపూడి, పరిసర ప్రాంతగ్రామస్తులకు శుభవార్త

10వ, తరగతి ఆపై చదివిన విద్యార్థులకు

అతి తక్కువ ఖర్చుతో MS office, DTP ఇంగ్లీషు, తెలుగు నేర్పబడును.

వివరాల కోసం

94406 62699

# రాజధాని వార్తలు

కలం

## ఆరోగ్యమే మహాభాగ్యం

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు మన పెద్దలు.. మన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవలసిన భాద్యత మనందరిపైనా ఉంది. ఏ జబ్బూరాకుండా ఉండాలంటే మనమంతా ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందే. తీసుకునే ఆహారం ఎలా ఉండాలో మన పూర్వీకులు తెలియచేశారు. చిన్నప్పటి నుంచి పౌష్టికాహారం తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న కుటుంబంలో ఎక్కువగా న్యూట్రీషియన్ల సలహాలు పాటిస్తున్నారు. సమతుల్య ఆహారంతోపాటు ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయమని వైద్యులు సలహా ఇస్తున్నారు. దీన్ని మనమంతా నిజజీవితంలో పాటించాలి. ఆరోగ్యకర సమాజం మనకు, మన గ్రామానికి మన రాష్ట్రానికి, మన దేశానికి ఎంతో లాభమని చెప్పటం అశయోక్తికాదు. మనదేహం సహకరిస్తేనే మనం ఏ పనైనా సులువుగా చేయగలము. తద్వారా ప్రత్యక్షంగా మనకు లాభమే అయినా దేశ అభివృద్ధిలో మనంసైతం పాలు పంచుకున్నట్లే. ఒకదేశ ఆర్థిక అభివృద్ధికి కొలమానం ఆదేశ జి.డి.పి.నే.. మన పౌరులు ఆరోగ్యకరంగా ఉండి తమతమ వృత్తిపరమైన, వ్యాపారపరమైన లావాదేవీలు అత్యున్నతంగా చేసివున్నప్పుడు ఆర్థికంగా ఎదగటం అంటే దేశ ఆర్థిక పురోగతిలో భాగస్వాములవుతారు.

నిజానికి మన పల్లె పడుచులంతా రక్తహీనతతో చాలా రోగాలను ఎదుర్కొంటున్నారు. సమతుల్య ఆహారం లేకపోవడమే దీనికి కారణం. టీన్స్‌లో పెళ్లిళ్లు కావడం, బిడ్డలను కనడం, వారిని సాకడం కూడా ఈ రక్తహీనతకు కారణమవుతుంది. పట్టణాలతో పోలిస్తే, పల్లెల్లో బాలల ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉంటోంది. పారిశుద్ధ్యం, తాగునీరు కొరతగా ఉండటం కూడా ఒక కారణం. ఇందుకోసం ప్రభుత్వాలు పల్లెల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంచినీటి సరఫరా చేయాలి. తెలుగుదేశంపార్టీ విజయం సాధిస్తే రూ. 2 లకే 25 లీటర్ల తాగునీటిని అందిస్తామని చంద్రబాబునాయుడు ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అది అమలు జరగడంలేదు. అభివృద్ధి చెందిన పాశ్యాత్త దేశాలైన అమెరికా,కెనడాలలో ఆరోగ్యం గురించి తీసుకుంటున్న జాగ్రత్తలు ఆదేశ పురోగతికి ఎంతో సహకరిస్తున్నాయి. ప్రత్యక్షంగా అమెరికన్ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పలుమార్లు వ్యాఖ్యానించటం నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. మన ప్రభుత్వాలు, ఉద్యోగులను, వివిధ కంపెనీలను ఆరోగ్య జాగ్రత్తలు గమనించి విశదంగా వివరించి వారు దేశ ఆరోగ్యంలో పాలుపంచుకోవాలి. దీనికోసం ప్రభుత్వ వైద్యశాలలను సమున్నతంగా నిర్మించాలి. మన ప్రభుత్వ వైద్యశాల దుస్థితి చూసి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉందా? అని అనిపిస్తుంది. సమగ్ర నిర్వహణలోపం, వైద్యులు, వైద్యాధికారులు, నర్సులు, సిబ్బంది నిర్లక్షంలో ప్రజలకు వైద్యం అందుబాటులో లేదనే చెప్పారు. ఎందుకంటే గత 5 సంవత్సరాలు చూస్తే లెక్కలేనన్ని సంఘటనలు వైద్యులు లేక సిబ్బందివల్ల రోగులు చనిపోయిన సంగతి మన పాలకులకు తెలుసు. దీని వల్ల ఎంత నష్టంజరుగుతుందో గ్రహించవలసిన బాధ్యత మన పాలకుంది. దీనితోపాటుగా మెడికల్ షాపులులలో ఇచ్చే మందుల నాణ్యత లోపంతో వ్యాధులు నయమవటంలేదు. దీంతో 4,5 రోజులలో తగ్గవలసిన జబ్బు నెలరోజులుపట్టినా ఆశ్చర్యంలేదు.దీనివల్ల ప్రధానంగా పౌరులు చేసే పనులు ఉద్యోగాలకు ఆటంకం జరుగుతున్నది. తద్వారా ఎక్కువ ఖర్చు అవటమే గాక ఆర్థికంగా వెనుకబడుతున్నామనడంలో ఎలాంటి సందేహంలేదు. దీనికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి మెడికల్ షాపులకు అందించే మందుల కంపెనీలపై

నియంత్రణ పెంచవల్సిన అవసరం ఉంది. ప్రజలకు అత్యుత్తమ వైద్యుసేవలందిస్తే వారు దేశ అభివృద్ధిలో పాల్గొనడమే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో పాలు పంచుకున్నవారవుతారు.మనదేశ అంబులెన్స్ వ్యవస్థ ఎంతో మెరుగు పడవలసిన అవసరం ఉంది. అంబులెన్స్ సమయానికి రావటం, రోగులను ఆసుపత్రికి సమస్యలను తరలించటం ఒక ఎత్తైతే మార్గమధ్యంలో తలెత్తే పేషెంటు సమస్యలను ఎదుర్కోన గలిగే నర్సింగ్ నిపుణులు అంబులెన్స్‌లో ఉండాలి. మనం నిత్యం ఎన్నో అంబులెన్స్‌లు ట్రాఫిక్ జాముల్లో నిలిచిపోయి, సమయానికి ఆసుపత్రికి చేరుకోలేక పోతున్నారు. తద్వారా పేపెంట్ చనిపోవటం జరగటం లేక సమయానికి వైద్యం అందించకపోవటం వల్ల వ్యాధి నివారణ చర్యలు తడిసిమోపిడి అవ్వటం ప్రత్యక్షంగా వారి ప్రాణాలపై భారం పడుతోంది. దీనివల్ల ప్రజా అభివృద్ధి కుంటుపడి దేశపురోగతికి ఆటంకం కల్గుతోంది. అంతేకాకుంగా ఎవరైనా విమానంలో ఆరోగ్య సమస్య తలెత్తితే మీరు ఎంతో చక్కగా పేషెంటుకు సహాయం చేసి, అత్యంత త్వరగా ఆసుప్రతిని తరలిస్తుంటారు. దీన్ని చూసైనా ప్రభుత్వ బస్సులు ,రైలు రవాణా సంస్థలు ఎంతో నేర్చుకోవలసిఉంది. ఏది ఏమైనా ప్రజలకు ఆరోగ్యం కలిగించిచైతన్యం కల్పించ వలసిన ప్రభుత్వం ఏదైనా ఉంది. దేశ సమగ్రత, ఆరోగ్య అభివృద్ధి, దేశ రక్షణ ఆదేశపాటల ఆరోగ్యంతోనే ముడిపడి ఉందనే విషయాన్ని పౌరులు, పాలకులు తెలుసుకోవాలి. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు.. మనం చేపట్టే ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలైనా అక్కడి నుంచి అమలు చేస్తేనే గాంధీ కలలుగన్న ఆరోగ్య భారత్ సాధ్యమవుతుంది.

## పౌరులు-చట్టాలు

Law-Citizen

కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
హైకోర్టు న్యాయవాది
98495 68901 / 83309 68901
katuruRavindraTrivikram@gmail.com





8 రాజ్యాంగంలోని మూడవ భాగంలోని పౌరుడికి - వ్యక్తికి గల తేడాలను స్పష్టం చేయటం జరిగింది. కొన్ని ప్రాథమిక హక్కులు కేవలం పౌరులకే పరిమితం ఉదా॥ అధికరణలు - 14,20,21,23,25,27,28. అధికరణలు - 15,17,18,20,24 ద్వారా ఇవ్వబడిన రాజ్యాంగ హామీలు చట్టసభల అధికార పరిధిలోకి వస్తాయి. వాటికి పరిమితులను కూడా నిర్వహిస్తుంది.

ప్రాథమికహక్కులు-అప్రాథమిక హక్కుల (Non - fundamental rights)కు మధ్య స్పష్టమైన తేడా ఉంది. ప్రాథమిక హక్కుల్ని ఏ చట్టము, అత్యధిక పరిస్థితి, ఆచారం, ప్రభుత్వం ఆదేశం తొలగించలేదు. ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఏ చట్టమూ చెల్లదు. దానిని రద్దు చేసే అధికారం సుప్రీం కోర్టుకి ఉంది. ప్రాథమిక హక్కులకు లోబడే చట్ట సభలు, ప్రభుత్వం తమ విధులు నిర్వహించాల్సి ఉంటుంది.

ప్రాథమిక హక్కుల్ని మరింత శక్తిమంతం చెయ్యడానికి 12వ అధికరణం దేశము లేక ప్రభుత్వం (the state) గురించి, అధికరణం 13(3) (a) చట్టం గురించి విస్తృతంగా వివరిస్తాయి. (రామకృష్ణ దార్మియా వి.ఎస్.ఆర్.టెండ్యూలర్ కేసులో ఈ వివరాలు ఇవ్వబడ్డాయి)

ప్రాథమిక హక్కులు రాజ్యాంగ ఉపోద్ఘాతానికి సహజ పరిణామాలు. వాటిని న్యాయవ్యవస్థ గవర్నమెంట్ మీద కూడా ప్రయోగించవచ్చు. రాజ్యాంగం ఏర్పడకముందు,ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా అమలులో ఉన్న అన్ని చట్టాలు, రాజ్యాంగం అమలు తేదీ నుండి రద్దయినట్లే. అధికరణం 13 (1) ఈ విషయాన్ని స్పష్టీకరిస్తోంది.

అధికరణం 13 (2) మరింత స్పష్టంగా ప్రాథమిక హక్కుల ప్రాధాన్యతను ఇలా తెలియజేస్తోంది. "రాజ్యాంగంలోని మూడవ భాగంలోని ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే విధంగా ప్రభుత్వం ఎలాంటి చట్టమూచేయరాదు. అలాచేయబడిన చట్టంలో ప్రాథమిక హక్కులకు విఘాతం కల్గిస్తున్న అంశాలు చెల్లుబాటుకావు".

**12వ అధికరణం -'ప్రభుత్వ'-నిర్వచనం :** ప్రాథమిక హక్కుల గురించి మరిన్ని వివరాలు తెలుసుకునే ముందు 12వ అధికరణం ప్రభుత్వం గురించి ఇచ్చిన నిర్వచనం గురించి తెలుగుకుందాం-దేశ ప్రభుత్వం అనగా

* కేంద్ర ప్రభుత్వం, భారత పార్లమెంటు
* వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు, చట్టసభలు
* కేంద్ర ప్రభుత్వనియంత్రణలో, దేశ సరిహద్దుల మధ్యగల

**స్థానిక అధికార సంస్థలు అవేమిటంటే**

* మున్సిపల్ కమిటీలులేక కార్పొరేషన్లు
* జిల్లా సంస్థలు
* అభివృద్ధిట్రాస్టులు
* పంచాయితీలు
* పోర్టుట్రస్టులు

**ఇతర - అధికార సంస్థలు :** ఈ విభాగంలోని రాజ్యాంగం లేదా చట్టాల ద్వారా ఏర్పడిన అధికార సంస్థలన్నీ వస్తాయి. ఉదా॥ యూనివర్సిటీలు ప్రభుత్వ సంస్థలుగా గుర్తింపు పొందటానికి ఈ క్రింది అంశాలు ఉండి తీరాలని సుప్రీంకోర్టు - AIR1981se 487 అజయ్‌హసియా ఖలిద్ ముజిబ్‌కేసులో స్పష్టం చేసింది.

- కార్పొరేషన్ మొత్తం పెట్టుబడి ప్రభుత్వమే సమకూర్చడం
- ప్రభుత్వమే కార్పొరేషన్ ఖర్చులన్నీ భరించడం
- కార్పొరేషన్ ఎదురులేని అధికారం (monopoly) కలిగి ఉండటం అది ప్రభుత్వం చేత కల్పించబడటం లేదా రక్షింపబడటం
- ప్రభుత్వం యొక్క గాఢమైన లేక వ్యాపక (pervasive) నియంత్రణ కలిగి ఉండటం
- కార్పొరేషన్ కార్యకలాపాలు ప్రజాప్రాముఖ్యతను కలిగి, ప్రభుత్వకార్యకలాపాలకు సంబంధించినవిగా ఉండటం
- ఏదైనా ప్రభుత్వ సంస్థ కార్పోరేషన్ బదిలీ చేయబడి, ప్రభుత్వ ఏజెంటుగా వ్యవహరించడం.


పైన చెప్పినవన్నీ 'ప్రభుత్వ' నిర్వచనాన్ని సంపూర్ణంగా ఇవ్వలేకపోయినా, వీటి వినియోగం, ప్రయోజనం విస్తృతంగా ఉంది. ఇటీవల ఏర్పడిన బ్రాహ్మణ, పోలీసు గృహ కార్పొరేషన్లను వీటికి ఉదాహరణలుగా చెప్పవచ్చు.

**పాఠకులు తమ న్యాయ సందేహాలు నేరుగా ఫోను ద్వారా తెలుసు కోవచ్చు.**



వెలగపూడి నుంచి సచివాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న దృశ్యం

## కార్పొరేట్‌కు ధీటుగా ఆరోగ్య కేంద్రాలు



**పలాస:** రాష్ట్రంలో ప్రైవేటుకు ధీటుగా కార్పొరేట్ వసతులతో కూడిన ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచుకుందామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లాలోని పలాస, కాశీబుగ్గ పురపాలక సంఘంలో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కేంద్రాల ద్వారా రోగులకు ఉచితంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. అక్కడి నుంచి పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి చేరుకుని డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. డయాలసిస్ కేంద్రాలను 225చోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మే 15నాటికల్లా సోంపేటలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర బీసీ వెలేఫేర్ మంత్రి కింజిరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే శ్యాంసుందర్ శివాజి, జిల్లా తెదేపా అధ్యక్షురాలు శిరీష, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ జాయింట్ కమిషనర్ జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మ అవార్డుల ప్రదానం



**న్యూఢిల్లీ :** రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గురువారం 44 మందికి పద్మ అవార్డుఉ అందజేశారు. సమాజం కోసం గణనీయమైన సేవలందించిన ఆయన ఈ ప్రతిష్టాత్మక పురస్కారంతో సన్మానించారు. పద్మ అవార్డుల ప్రదానోత్సవం గురువారం రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో అట్టహాసంగా జరిగింది. ప్రఖ్యాత గాయకుడు కేజే యేసుదాస్,అధ్యాత్మిక గురువు సద్గురు జగదీష్ వాసుదేవ్‌లు పద్మ విభూషణ్ అవార్డును అందుకున్నారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సుందర్ లాల్ పాట్వా తరపున పురస్కారాన్ని ఆయన భార్య స్వీకరించారు. మొత్తం 44 మందికి పద్మ విభూషణ్, పద్మభూషన్,పద్మశ్రీ అవార్డులు అందజేశారు. అవార్డు గ్రహీతల్లో 40 మంది హాజరుకాగా మరో ముగ్గురికి పోస్తుమస్ (మరణాంతరం) అవార్డులు లభించాయి. పద్మశ్రీ అవార్డు గ్రహీత ఒకరు గైర్హాజరయ్యారు. సంగీత వాయిద్యం'మోహన్ వీణ' సృష్టికర్త పండిత్ విశ్వమోహన్ భట్: మోడరన్ లాంగ్వేజెస్ ప్రొఫెసర్, కాశీ విశ్వనాథ్ దేవాలయ ఆచార్యులు దేవిప్రసాద్ ద్వివేది జైన సన్యాసి జైనాచార్య రత్నసుందర్‌సూరి మహారాజ్‌లు రాష్ట్రపతి చేతులమీదుగా పద్మభూషణ్ అవార్డులు అందుకున్నారు. జర్నలిస్టుచో ఎస్ రామస్వామి పద్మభూషణ్ (పోస్తుమస్) అవార్డును ఆయన భార్య స్వీకరించారు. చెఫ్ సంజీవ్‌కపూర్, గాయకుడు కైలాష్ ఖేర్,బాలీవుడ్ కౌన్సిలర్ (చరిత్రకారులు) భావనా సోమయా, విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి కన్వల్ సిబల్, ఒలింపిక్స్‌లో రాణించిన జిమ్నాస్ట్ దీపా కర్మాకర్,రెజ్లర్ సాక్షి మాలిక్, డిస్కస్‌త్రోవర్ వికాస్ శివే గౌడ, పారాలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన మరియప్పన్‌తో పాటు పలువురిని పద్మశ్రీ వరించింది. కైలాష్ ఖేర్ మాట్లాడుతూ ఈ అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా ఉందన్నారు. మోకాలి గాయంతో బాధపడుతూ సరిగ్గా నడవలేకపోతున్న కర్మాకర్‌ను గమనించిన ప్రధాని ఆమెను పరామర్శించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మోకాలికి గాయమైనందున ఐదారు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉందని, ఆ తర్వాత కామన్‌వెల్త్ గేమ్స్‌కు శిక్షణ ప్రారంభిస్తామని అసోందకు చెందిన ఈలా అహ్మద్ (81) పశ్చిమబెంగాల్‌కు చెందిన స్వచ్ఛంద అగ్నిమాపక సిబ్బంది బిపిన్ గనత్రాను పద్మశ్రీతో సన్మానించారు. 40 ఏళ్లుగా కోల్‌కత్తాలో ఎక్కడ అగ్నిప్రమాదం జరిగినా అగ్నిమాపక అధికారులతో పాటు గనత్రా ఘటనాస్థలిని చేరుకునేవారు. ' పదేళ్ల వయస్సులో ఈ పనిని ప్రారంభించాను. ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సాయం చేయాలనే ప్రతి ఘటనా స్థలికి చేరుకునే వాడిని, చేతనైన సాయం చేసేవాడిని, ఓ అగ్నిప్రమాదంలో నా సోదరుడ్ని కోల్పోయా... ఆపై అగ్నిమాపక దళానికి విరివిగా సహాయ సహకారాలు అందించటం ప్రారంభించాను.' అని గనత్రా వెల్లడించారు. పోచంపల్లి చీరలను నేసే లక్ష్మీ ఆశుయంత్రం సృష్టికర్త,తెలంగాణకు చెందిన చింతకింది మల్లేశం: గుజరాత్‌లో రోడ్డు ప్రమాద బాధితులకు ఉచితంగా అంబులెన్స్,వైద్య వసతి కల్పిస్తూ'హైవేమెసయ్య'గా పేరుగాంచిన డాక్టర్ సుబ్రతో దాస్‌లు పద్మశ్రీ అవార్డును బంధు'గా ప్రసిద్ధిగాంచిన కర్ణాటకకు చెందిన గిరీష్ భరద్వాజ్, నేపాల్‌కు చెందిన 67 ఏళ్ల అనురాధా కొయిరాలా,'దివ్యాంగ్' రైతుగా పిలవబడే గుజరాత్‌కు చెందిన గేనాభాయి దర్గాభ్యాయి పటేల్ ఆలియాస్ అనార్ దాదా: పురాతత్వ శాస్త్రజ్ఞుడు అశోక్‌కుమార్ భట్టా చార్య (పోస్తుమస్) బాల సాహిత్య రచయిత ఇలీ అహ్మద్,షెహనా యి విద్యాంసులు కృష్ణరామ్ చౌదరి, టెలికాం నిపుణులు త్రిపురనేని హనుమాన్ చౌదరి, సామాజిక కార్యకర్త దత్తాత్రేయ నారాయణ్, జర్నలిస్ట్ దల్బీర్ దత్‌లు ఉన్నారు. చరిత్రకారుడు తిలక్ గితాయి. చంద్రాయన్ మిషన్‌లో పనిచేసిన శాస్త్రవేత్త జితేంద్ర నాథ్ గోస్వామి, నటుడు సాహు మెహర్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ ముకుట్ మిన్స్, ఒడిస్సీ నర్తకి అరుణామొహంతీ, లింబో బాషను ఆధునీకరించిన బిర్జా బహదూర్ సుబ్బా మురింగ్లా, మృదంగ కళాకారుడు టీకే మూర్తిలను రాష్ట్రపతి పద్మశ్రీతో సన్మానించారు. ఇరానియన్, సెంట్రల్ ఏషియా స్టడీస్ నిపుణులు కాశినాథ్ పండిల్, కర్ణాటక సంగీతకారులు పరస్సాలా బి పొన్నమ్మల్, శిల్పి అలెక్కయాదగిరిరావు, టెక్నాలజీ ప్రొఫెసర్ అజయ్ కుమార్ రెయిమ్, అమెరికాకు చెందిన మీడియా మ్యాగ్నెట్ హస్‌ముఖ్‌షా, సంస్కృత నిపుణులు హరిహర్ క్రిపాలు త్రిపాఠి, ఉనాని నిపుణులు మహమ్మద్ అబ్దుల్ వాహిద్, ప్రముఖ సర్జన్ డాక్టర్ దేవేంద్ర పటేల్‌లు అవార్డులు అందుకున్నారు. కాగా, పద్మశ్రీ గ్రహీత కన్నడ నిఘంటు రచయిత జి.వెంకటసుబ్బయ్య గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేబినేట్ మంత్రులు, లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

### 44 మందికి రాష్ట్రపతి సన్మానం

## విజయవాడ విమానాశ్రయానికి ప్రయాణీకుల పోటు



**రా.వా.ప్రతినిధి-విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పడిన తరువాత గన్నవరం విమానాశ్రయంలో ప్రయాణీకుల సంఖ్య పెరిగింది. 2016-17 సంవత్సరములో రాజధాని అమరావతికి ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆరు లక్షల యాభై వేలకు పైగా 2016-17 లో ప్రజలు విమానయానం చేసారని విమానాశ్రయం డైరెక్టర్ మధుసూదనరావు తెలిపారు. గన్నవరంలో విమానాశ్రయంలో 61 శాతం ప్రయాణీకుల నమోదు అయ్యారని రావు తెలిపారు.ఈ సంవత్సరంలో 11631 విమాన రాకపోకలు జరిగాయని తెలిపారు. ఈ సంవత్సరంలో పది లక్షల ప్రయాణీకుల రాకపోకలు జరిగే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్, విజయవాడ, మద్రాసు, బెంగుళూరు మధ్య ప్రయాణాలు చేసే వారి సంఖ్య అత్యధికంగా ఉందని విమానశ్రయ డైరెక్టర్ తెలిపారు.

## శశికళ మేనల్లుడు మృతి

**తంజావూరు:** అన్నాడీఎంకే తాత్కాలిక ప్రధాన కార్యదర్శి వి.కె.శశికళ మేనల్లుడు టి.వి.మహాదేవన్ (47) శనివారంనాడు కన్నుమూశారు. గుండెపోటుతో కోడంబాక్కంలో ఆయన మ ృతిచెందినట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. కోడంబాక్కం సమీపంలోని తిరువిదైమరుదూరులోని ఓ ఆలయానికి కారులో వెళ్తుండగా ఛాతీలో నొప్పిగా ఉన్నట్టు ఆయన చెప్పడంతో వెంటనే అక్కడి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆయనను చేర్చారు. అయితే మార్గమధ్యంలోనే ఆయన కన్నుమూసినట్టు వైద్యులు ప్రకటించారు. శశికళ పెద్ద సోదరుడు వినోదగన్ కుమారుడైన మహాదేవన్ తంజావూరులో ఉంటున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఎయిర్‌టెల్ మరో బంపర్ ఆఫర్

airtel

**న్యూఢిల్లీ :** జియో ధన్ ధనా ధన్ ఆఫర్ కు పోటీగా నిన్న కాక మొన్ననే అదిరిపోయే ప్రీపెయిడ్ ఆఫర్‌ను ప్రకటించిన టెలికాం దిగ్గజం ఎయిర్ టెల్, మరో బంపర్ ఆఫర్ ను తీసుకొచ్చింది. 'హాలిడే సర్ ప్రైజెస్" ఆఫర్ వాలిడిటీని మరో 30 రోజులు పాటు పొడిగిస్తున్నట్టు పేర్కొంది. దీంతో వన్ మోర్ బిల్లింగ్ సైకిల్ కింద కూడా ఉచిత డేటాను పోస్టు పెయిడ్ కస్టమర్లు వాడుకోవచ్చు. ఇప్పటివరకు ఎయిర్ టెల్ సర్ ప్రైజ్ ఆఫర్ ను క్లయిమ్ చేసుకోని వారికి ఏప్రిల్ 30 వరకు సమయమిచ్చింది. మార్చి 31తో ఈ ఆఫర్ ను క్లయిమ్ చేసుకునే గడువు ముగిసింది. ప్రస్తుతం ఏప్రిల్ 30 వరకు దీన్ని పొడిగించింది. సమ్మర్ హాలిడేస్ ను ద ృష్టిలో ఉంచుకుని కంపెనీ ఈ ఆఫర్ గడువును పొడిగించినట్టు తెలుస్తోంది. ఈ డేటా సర్ ప్రైజ్ ఆఫర్, ఫిబ్రవరి 28 కంటే ముందస్తుగా ఎయిర్ టెల్ నెట్ వర్క్ లోకి మారిన పోస్టు పెయిడ్ సబ్ స్క్రైబర్లకు మాత్రమేనని కంపెనీ తెలిపింది. ఎలాంటి ధరలు లేకుండా ఉచితంగా నెలకు 10జీబీ 4జీ డేటాను అందించనున్నట్టు అంతకమునుపే కంపెనీ పేర్కొంది. ఈ ఆఫర్ కింద కంపెనీ నెలకు 10జీబీ ఉచిత డేటా చొప్పున మూడు నెలల పాటు 30జీబీ డేటాను అందిస్తోంది. అంటే ఇప్పుడు ఆ ఆఫర్ ను క్లయిమ్ చేసుకున్నా.. మరో మూడు నెలల పాటు 30జీబీ ఉచిత డేటాను వాడుకోవచ్చు. అదేవిధంగా బెస్ట్ ఇంటర్నేషనల్ రోమింగ్ రేట్లకు కూడా ఇవ్వనున్నట్టు తెలిపింది.ప్రస్తుతం యూజర్లు దేశం విడిచి విదేశాలు వెళ్తున్న సమయంలో రోమింగ్ ప్యాక్ ను యాక్టివేట్ చేసుకోవడం మరిచిపోతే, వారికి ఆటోమేటిక్ గా అవసరమైన ప్యాక్ లను యాక్టివేట్ చేసేలా ఈ ప్లాన్ ఉపయోగపడుతోంది. ఉదాహరణకు సింగపూర్ కోసం రూ.499తో డైలీ ప్యాక్ ను ఎయిర్ టెల్ ఆఫర్ చేస్తే, దాన్ని యూజర్లు యాక్టివేట్ చేసుకోకుండానే సింగపూర్ కు వెళ్లినప్పుడు కంపెనీ ఆటోమేటిక్ గా దీన్ని యాక్టివేట్ చేస్తోంది. అయితే యూజర్ల డైలీ వాడకం రూ.499కి మించితేనే ఆ ప్యాక్ ను కంపెనీ యాక్టివేట్ చేస్తోంది. ఒకవేళ యూజర్ల డైలీ వాడకం 499 రూపాయల కంటే తక్కువగా ఉంటే, సాధారణ రేట్ల ప్రకారమే ఛార్జీలు వేస్తోంది.





మంత్రి పితాని సత్యనారాయణను కొమ్ము చిక్కాలలోని మంత్రి నివాసంలో దళిత ప్రజాఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు వసంతాడ నాగేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## మరో 10 రోజులు ధాన్యం కొనుగోళ్లు



**రా.వా. ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో మరో 15 రోజుల పాటు ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన సచివాలయంలో తన ఛాంబర్‌లో విలేకర్లతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లో ఆన్‌లైన్ ద్వారా రైతుల ఖాతాల్లో నగదును నేరుగా జమ చేస్తామన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు నిలిపివేసినట్లు తన దృష్టికి వచ్చిందని, రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొనే ధాన్యం కొనుగోలు గడువును 15 రోజులు పెంచుతున్నట్లు ప్రత్తిపాటి స్పష్టం చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో నగదు రహిత లావాదేవీలు తప్పనిసరి కాదని ప్రకటించారు. రేషన్ డీలర్లు ఎవరైనా నగదు లావాదేవీలు జరపాలని పట్టుబడితే చర్యలు తీసుకుంటామని, కార్డుదారులు తమకు వీలైనట్లు సరుకులు కొనుగోలు చేసుకోవచ్చున్నారు. కోటి 40 లక్షలపైగా ఉన్న కార్డు దారులకు నాణ్యమైన సరుకులను పంపిణీ చేస్తామని, పేదలకు అన్నం పెట్టే ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ నాటికి అందరికీ గ్యాస్ కనెక్షన్లు అందిస్తామని, కేంద్ర ప్రభుత్వం చక్కెరపై సబ్సీడీ ఎత్తి వేసిందని, కార్డుదారులపై ఏప్రిల్ నెల భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీపై చక్కెర పంపిణీ ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పాలి.

**బాధ్యతలు స్వీకరించిన ప్రత్తిపాటి**

ఇప్పటివరకు వ్యవసాయశాఖ మంత్రిగా వ్యవహరించిన ప్రత్తిపాటి పుల్లారావుకు మంత్రివర్గ విస్తరణలో పౌరసరఫరాల శాఖను కేటాయించారు. సచివాలయం లోని పాత ఛాంబర్‌లోనే ఆయన ప్రత్యేక పూజలు చేసి పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రత్తిపాటికి మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, దేవినేని ఉమా మహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, ఎంపీ రాయపాటి సంబశివరావు, ఎమ్మెల్యేలు జివిఎస్.ఆంజనేయులు, శ్రావణ్ కుమార్, జడ్పి ఛైర్మన్ జానీమున్, ఎమ్మెల్సీ రామకృష్ణ , పౌరసరఫరాల కమిషనర్ రాజశేఖర్, డైరెక్టర్ రవిబాబు ఇతర ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య ఓ సమస్య పరిష్కారం

**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు పంచుకోవడానికి అంగీకారం**



**సచివాలయం :** ఆంధ్ర,తెలంగాణ ఇరు రాష్ట్రా మధ్య మూడేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భవన కార్మికులు, ఇతర నిర్మాణాల కార్మికుల సంక్షేమ బోర్డు నిధుల సమస్య పరిష్కారమైనట్లు ఉపాధి, కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ చెప్పారు. సచివాలయం 4 బ్లాక్‌లోని పబ్లిసిటీ సెల్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఇంత కాలం అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య సామరస్యంగా పరిష్కారమవడం శుభపరిణామం అన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రాబు నాయుడు, కె.చంద్రశేఖరరావుల అంగీకారం మేరకు తెలంగాణ కార్మిక శాఖ మంత్రి నాయని నరసింహా రెడ్డితో తాను మాట్లాడినట్లు చెప్పారు. అలాగే ఇరు రాష్ట్రాల అధికారులు కూడా మాట్లాడి ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలిపారు. మన రాష్ట్ర అధికారులుపై పెట్టిన కేసులు కూడా ఎత్తివేయడానికి అంగీకారం కుదిరినట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, చర్చలు జరపడం ద్వారా ఈ సమస్య పరిష్కారమైనట్లు తెలిపారు.

సంక్షేమ బోర్డుకు సంబంధించిన నిధులు ఇరు రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన 58+42 నిష్పత్తిలో పంచుకోవడానికి ఇరు ప్రభుత్వాలు అంగీకరించాయి. 2014 జూన్ 1వ తేదీ నాటికి మొత్తం నిధులు రూ.1463 కోట్ల 44 లక్షలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో రూ.458 కోట్ల 52 లక్షలు ఇరు రాష్ట్రాల పీడీ ఖాతాలలో జమ అయ్యాయి. ఏపీ ఖాతాలో రూ.267 కోట్ల 41 లక్షలు, తెలంగాణ ఖాతాలో రూ.191 కోట్ల 11 లక్షలు జమ అయ్యాయి. మిగిలిన రూ.1105 కోట్ల 56 లక్షలలో ఏపీకి రూ.639 కోట్ల 91 లక్షలు, తెలంగాణకి రూ.465 కోట్ల 64 లక్షలు జమ కావలసి ఉంది. రాష్ట్రంలోని పెద్దలు ఎవరినీ సంప్రదించకుండా చీకటి ఒప్పందం ద్వారా పాస్ చేసిన రాష్ట్ర పునర్వ్య వస్థీకరణ బిల్లు వల్ల అనేక సమస్యలు తలెత్తాయ్యన్నారు. వాటిని కూడా ఇదేవిధంగా పరిష్కారించుకుంటామని చెప్పారు. ఉద్యోగులు, టూరిజం, పోలీస్ కేసులు వంటి సమస్యలన్నిటినీ పరిష్కరించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావాలని కోరుకుంటున్నామన్నారు. ఏపీ ప్రభుత్వ పక్షాన తాము సిద్ధంగా ఉన్నట్లు మంత్రి పితాని చెప్పారు.

## రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్ బాధితులకు రైల్వే ఎక్స్‌గ్రేషియా

**లక్నో:** మీరట్-లక్నో రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్ శనివారం ఉదయం పట్టాలు తప్పిన ఘటనలో గాయపడిన ప్రయాణికులకు రైల్వే శాఖ రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం నష్టపరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50,000, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25,000 చొప్పున పరిహారం ప్రకటించారు. ఉదయం 8.05 గంటల ప్రాంతంలో ముందపండా-రాంపూర్ స్టేషన్ల మధ్య రైలుకు చెందిన ఎనిమిది బోగాలు పట్టాలు తప్పాయి. తొలుత 8 మంది గాయపడినట్టు వార్తలు వచ్చినప్పటికీ ఎవరికీ పెద్దగాయాలు తగలలేదని, ఒకరిద్దరికి మాత్రమే స్వల్పగాయలయ్యాయని అధికారులు తెలిపారు. గాయపడిన వారికి తక్షణ వైద్యసహాయం అందించారు. క్షతగాత్రులకు అవసరమైన సాయం అందించాలని రాష్ట్ర మంత్రి బలదేవ్ ఔలక్‌ను యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. రైల్వే మంత్రి సురేష్ ప్రభు వెంటనే స్పందించి సమాచారం తెలుసుకుని. ప్రమాదంపై తక్షణ దర్యాప్తునకు ఆదేశించారు. అధికారులు తక్షణమే ట్రాక్ పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

## ముగిసిన కళాపరిషత్ అష్టమ వార్షికోత్సవాలు



**రా.వా ప్రతినిధి. కరింశెట్టి మూర్తి (భీమవరం) :** వీరవాసరం కళాపరిషత్, చిలకమర్తి కళాప్రాంగణం, గుండా లక్ష్మీరత్నావతి కళావేదిక పై 5 రోజులు పాటూ జరిగిన అఖిల భారత స్థాయి నాటిక పోటీలు ముగిసాయి. మొదటిరోజు ప్రారంభ సభలో కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ అధ్యక్షతన కాపుమిత్ర పత్రిక ప్రధాన సంపాదకులు గుగ్గిలపు హరిశ్చంద్రప్రసాద్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఎ.ఎం.సి ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు సన్మానించారు. అనంతరం నాటికలు ప్రదర్శించారు. రెండవరోజు మేలుకొలుపు, చేతిరాత కలహాలకాపురం నాటికలు ప్రదర్శించారు.మూడవరోజు రాష్ట్ర సమాచార కమీషనర్, లామ్ తాంతియాకుమారి, రిటైర్డు డిప్యూటీ రిజిష్ట్రర్ హైకోర్టు పాలకోడేటి కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు పాల్గొన్నారు. అనంతరం పున్నామ నరకం, ఎవరిని ఎవరు క్షమించాలి, ఉయ్యాల నాటికలు ప్రదర్శించారు. నాల్గవరోజు సినీ నాటక నటుడు ప్రయోక్త పులఖండం నాగేశ్వరరావుగారిని సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రులు పైడికొండల మాణిక్యాలరావు పాల్గొని ప్రసంగించారు. నాటిక పరిషత్ నడపటం చాలా కష్టతరమైన ఈ రోజుల్లో ఐదురోజులు కార్యక్రమాలు చేయటం చాలా వ్యయప్రయాసలతో కూడిన విషయం అని వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షులు కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం దిష్టిబొమ్మలు, యధాప్రజా, పితృదేవోభవ నాటికలు ప్రదర్శించారు.చివరిరోజు ముగింపు సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రులు పీతాని సత్యనారాయణగారు, ఎమ్మెల్సీ మేకా శేషుబాబు పాల్గొని సినీ నిర్మాత, సంతోషం సినీ పత్రిక ఎడిటర్ కొండేటి సురేష్, సి.బి.ఐ డి.యస్.పి బండి పెద్దిరాజును (న్యూఢిల్లీ) ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్రంలో ఉత్తమంగా ఎంపిక చేసిన పౌరాణిక, చారిత్రాత్మక నాటకాలలో ఏకాపాత్రాభినయాలు ప్రదర్శించారు.

# ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

**వైఎస్సార్ జిల్లా :** తీవ్ర గందరగోళం మధ్య ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ఆదివారానికి వాయిదా పడింది. శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందంటూ అధికార టీడీపీ ఛైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేయించింది. ఇప్పటికిప్పుడు ఎన్నిక జరిగితే తమ ఓటమి ఖాయమనుకున్న టీడీపీ సభ్యులు శనివారం పక్కా ప్రణాళికతో ఎన్నికల హాలులో వీరంగం సృష్టించారు. తక్షణమే ఎన్నికను వాయిదా వేయాలంటూ టీడీపీ కౌన్సిలర్లు కుర్చీలు, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. దీంతో శాంతి భద్రతలను సాకుగా చూపిన అధికారులు ఛైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీ సీటును దక్కించుకున్న విధంగానే.... ఎలాగైనా ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ కూడా దక్కించుకోవాలని టీడీపీ కుటిల ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి ఆదినారాయణ రెడ్డి ప్రతిపక్ష సభ్యులకు లేఖ రాస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. కాగా అంతకు ముందు ఎన్నికల హాల్‌లో కుర్చీలను ధ్వంసం చేసిన టీడీపీ కౌన్సిలర్లు... అనంతరం మినిట్స్ బుక్‌ను లాక్కువెళ్లారు. ఈ ప్రయత్నాన్ని వైఎస్సార్ సీపీ సభ్యులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. మరోవైపు పోలీసులు రంగప్రవేశం చేసి టీడీపీ కౌన్సిలర్ పుల్లయ్య వద్ద నుంచి మినిట్స్ బుక్‌ను స్వాధీనం చేసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నిన్నే విప్ జారీ చేసింది. దీంతో గతంలో టీడీపీకి మద్దతు పలికిన కౌన్సిలర్లు. తిరిగి వైఎస్సార్ సీపీలోకి వచ్చారు. కాగా సమావేశం నిర్వహించాలంటే మొత్తం41 మందిలో 21 మంది హాజరు కావాల్సి ఉంటుంది. ఏ ఒక్కరు హాజరుకాకపోయినా ఎన్నికను ఎన్నికల అధికారి వాయిదా చేయాల్సిఉంటుంది. ఆదివారం కూడా కోరం లేకపోతే తిరిగి ఎన్నికల కమిషన్‌కు తెలిపి తదుపరి వచ్చే నోటిఫికేషన్ వరకూ ఆగాల్సి ఉంది. మరోవైపు చిత్తూరు మేయర్‌గా కఠారి హేమలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె ఎన్నికను అధికారికంగా ప్రకటించిన జిల్లా కలెక్టర్.... అనంతరం హేమలతతో ప్రమాణ స్వీకారం చేయించారు.



# క్రీస్తు పునరుద్ధానం ఒక నమ్మకం

క్రీస్తు జననం ఒక చారిత్రాత్మక సత్యం.క్రీస్తు మరణం ఒక అమానుష చర్యకు సాక్ష్యం. క్రీస్తు పునరుద్ధానం ఒక నమ్మకం, విశ్వాసం. నిజం కంటే నమ్మకం విలువ కలది.దైవ సృష్టిలో ఉత్కృష్టమైన వాడు మానవుడు. వానిని దేవుడు దేవదూతలకంటే కొంచమే తక్కువగా సృష్టించాడు.దేవుడు " మన స్వరూపమునందు మన పోలిక చొప్పున నరులను చేయుదము" అనుకొనెను. ఆదికాండము 1వ అధ్యాయము 26 వ వచనము.కాని మానవుని ఆజ్ఞాతిక్రమము భగవంతునికి ఆగ్రహము కలుగచేసి తద్వారా ఏదేను వనమును, దేవుని సహవాసమును కోల్పోయేలా చేసింది. ఎన్న ప్రణాళికలు రచించినను, ఎందరితో మానవుని మంచి వానిగా మార్చుటకు ప్రయత్నించినను, దేవుడు మానవుని తన వద్దకు చేర్చుకోలేక పోయినాడు.అంతిమంగా తన కుమారుని మానవ రూపంలో పంపి ఆయనకు బలిదానంగా చేసి తద్వారా మానవునికి శాశ్వత విమోచన కలిగించేలా తన ఏకైక కుమారుని క్రయధనంగా చేసాడు. తండ్రి అయిన యెహోవా దేవుడు.బైబిల్ చదివే వారికి జీవితాన్ని తెలుసుకొని, మంచి క్రైసవునిగా జీవించాలి అనుకొనే వానికి బైబిల్‌లో నలుగురు వ్యక్తుల గురించి బాగా తెలుసుకుంటే మంచిది. మొదటిగా దావీదు మహారాజు ఈయన యేసుక్రీస్తు వంశానికి మూలపురుషుడు. ఆయన గొప్ప భక్తుడు. ప్రవచనాలు, తన ధ్యానంతో గొప్ప భక్తునిగా ఎన్నిక చేయబడినవాడు. రాజులు 1,2 వ గ్రంథములు,సమూయేలు గ్రంథము, దినవృత్తాంతములు గ్రంథములలో ఆయన చరిత్ర కథ ఉంటుంది. కీర్తనల గ్రంథములో ఆయన లోతైన ధ్యాన్యాంశములు మనకు గొప్ప భక్తిని కలిగిస్తాయి.

◆ రెండవిగా ఆయన కుమారుడైన రాజైన జ్ఞాని సొలోమాను చరిత్ర, ఆయన రచనలు. ఇతడు ఒక అద్భుతమైన వ్యక్తి. అత్యంత మేధా సంపన్నుడు. ఇతని చరిత్ర కూడా ఇంతకు ముందు చెప్పిన గ్రంథములలేనే ఉంటుంది. కాని ఆయన రచనలు సామెతలు,ప్రసంగి, పరమగీతము, ఈ మూడు గ్రంథములలో అద్భుతమైన రచన సామర్థ్యం దేవుని కనపడుతుంది. ఇక మూడవది మన ప్రభువైన యేసుక్రీస్తు. దైవపుత్రుడు, మానవ కుమారుడు, మనకు నిజమైన మాదిరి. 10 ఆజ్ఞలను రెండు ఆజ్ఞలుగా కుదించాడు. తన ప్రాణాన్ని త్యజించి, మనలను విమోచించాడు. మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలు జీవన సారము, బోధనా సారం మనకు అనుసరణీయం. నాల్గవవాడు అపోస్తలుడైన పౌలు, సౌలుగా ఉండి క్రీస్తును వ్యతిరేకించి అధిక విద్యావంతుడై, క్రైస్తవులను శిక్షించి, సంహరించి క్రీస్తుచేత మార్చబడి, అతి గొప్ప భక్తుడైన ధైర్యశాలి. క్రైస్తవ సిద్ధాతానికి గ్రంథకర్త అయిన వాడు పౌలు. క్రొత్తనిబంధనలో మొత్తంగా పౌలు సిద్ధాంతాలు అతి కీలకం. అతడు వ్రాసిన పత్రికలు వివిధ వ్యక్తులను, సంఘాలను ప్రభావితం చేయటమే కాక మనకు కూడా అనేకమైన జవాబులు తెలియచేస్తున్నాయి."హి ఈస్‌ది మౌత్ పీస్ ఆఫ్ క్రైస్ట్."శుభ శు క్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సిలువపై మరణించిన క్రీస్తు సమాధి చేయబడి, విశ్రాంతి దినం అయిన తరువాత ఆదివారం పునరుద్ధానము చెందెను. ఆదివారము తెల్లవారుజామున మగ్ధలేని మరియయు, వేరొక మరియయు యేసు సమాధి వద్దకు వచ్చి శరీరమునకు సుగంధద్రవ్యములు రాయవలెనని అనుకొనగా యేసు సమాధి వద్ద దేవదూతలు ఆయన అక్కడ లేడు అని మరణమును జయించి లేచడని తెలియచేసారు. కాని నమ్మేందుకు కావాలి విశ్వాసం. క్రైస్తవ జీవితం 3 స్తంభాలపై ఆధారపడి ఉంది. అవి విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ. ఈ మూడింటిలో ప్రేమ ఉత్తమైనది అని అపొస్తలుడైన పౌలు చెప్పుచున్నాడు. క్రీస్తు ప్రేమ మనం చూసే సినిమా ప్రేమ కాదు. అది అన్నింటిని సహిస్తుంది. దంబంముగా ప్రవర్తించదు. ప్రాణాన్ని కూడా త్యాగం చేయగలదు. మనిషిలో మార్పు తెస్తుంది. ఆ మార్పులేనిదే ఆయన త్యాగానికి అర్థం ఉండదు.



ఇక ఈస్టర్ విశేషాలు.ఈస్టరు పండుగనే క్రైస్తవులు పెద్దల పండుగగా జరుపుకుంటారు. ఉదయాన్నే సమాధులతోటను అలకరించి అక్కడ కొవ్వుత్తులు వెలిగించి ప్రార్ధిస్తారు. ఆంధ్ర సౌవార్తిక లూథరన్ సంఘం గత 100 సంవత్సరాలకు పైగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి 800 వందల మందికి పైగా సభ్యులను కలిగి ఈ కార్యక్రమాలు చక్కగా నిర్వహిస్తుంది. ఇతర సంఘాలు సభ్యులు కూడా వారి వారి క్రమాలలో ఈస్టర్‌ను జరుపుతారు. మీ అందరిని ఈస్టర్ శుభాకాంక్షలు గంజి జయరావు గాస్పల్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆంధ్ర లూథరన్ సంఘపక్షంగా ప్రేమతో తెలియచేస్తున్నాము.

– జి.ఎస్.పి. సాల్మన్ రాజు ఎం.ఎ.లిట్, ఎం.ఇ.డి.(పి.హెచ్.డి), ప్రిన్సిపాల్ డి.ఇ.డి. కాలేజి. నారాయణ కాలేజి ఎస్.ఎల్. విజయవాడ.

### మరణాన్ని జయించిన క్రీస్తు- నిజదేవుడు



యేసుక్రీస్తు జన్మవిధానము గొప్పది. పాపము లేకుండా పరిశుద్ధాత్మ వలన కన్యక మరియ గర్భమున జన్మించాడు. ఇది గొప్ప అధ్భుతము. ఎందరో మహానుభావులు జన్మించారు. కాని మరిణించి, తిరిగి లేవలేదు. కాని యేసయ్య మనకోసం శ్రమపడి సిలువపై ఏడు పలుకులు పలికి తన పరిశుద్ధ రక్తమును వనకై చిందించి సిలువపై మరణించాడు.

తిరిగి లేస్తానని చెప్పిన యేసయ్యను రోమన్ సైనికులు, అధికారులు, యూదామతపెద్దలు ఆయనను ఉంచిన రాతి గుహకు పెద్దబండరాయిని అడ్డుపెట్టి గొలుసులతో బంధించి కాపలా ఉంచారు. కాని ఆదివారము ఉదయమున దేవదూతలు వచ్చి ఆ రాతిని తొలిగించబడి ఉండుట, యేసయ్య సజీవుడిగా లేచాడను సంగతిని మగ్ధలేని, వేరొక మరియకు తెలియచేసి ఇతర శిష్యులకు కూడా తెలియచేయమన్నారు. యేసు 11 సార్లు తన శిష్యులకు కనిపించి 40 దినములు ఈ లోకంలో సంచరించి, అందరూ చూచచుండగా, పరిశుద్ధాత్మ దేవుని మనకు సంరక్షకుడుగా నియమించి ఆరోహణుడు అయ్యాడు. ఇలాంటి సంఘటన ప్రపంచంలో ఎన్నడూ, ఎక్కడా, జరగలేదు. ఎంతోమంది బాబాలు మత గురువులు ఎన్నో మాటలు చెప్పి, చనిపోయిన తరువాత అడ్రసు లేకుండా ఉన్నారు. కానీ క్రీస్తు దేవుని కుమారుడు, మానవ కుమారుడు, ఆయన పాతనిబంధనలో ఉన్న అన్ని ప్రవచనాలు నెరవేర్చి అంతిమంగా మరణాన్ని కూడా జయించి మనకు నిత్యజీవం అనుగ్రహించాడు. నమ్మి బాప్తిస్మము పొందిన వారికి రక్షణ అనుగ్రహించాడు. క్రీస్తు పునరుద్ధానాన్ని ఈస్టర్‌గా జరుపుకుంటాము. ఈ సంవత్సరము ఈస్టర్ మనకు 16వ తేది వచ్చినది. క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు మా లూథరన్ సంఘ సభ్యులకు మా పాస్టర్ గారికి అందరికి గంజి జయరావు గాస్పల్ అండ్ ఎద్యుకేషన్ ట్రస్ట్ తరుపున శుభాకాంక్షలు.

– శ్రీమతి గంజి మార్తా జయరావు గారు, రిటైర్డ్ టీజర్ ఛైర్మన్ జీజెఆర్ గాస్పెల్ అండ్ ఎద్యుకేషన్ ట్రస్ట్, రాయపూడి

# ఎస్సీ హాస్టళ్ల మూసివేతకు రంగం సిద్ధం

**రా.వా ప్రతినిధి-సీతానగరం :** విద్యకు ఎనలేని ప్రాధాన్యత కల్పిస్తున్నాయని, హరిజన, గిరిజనులకు మెరుగైన విద్యను అందిస్తామని ఒకపక్క ప్రగల్భాలు పలుకుతూ ఎస్సీ వసతి గృహాల మూసివేతకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలోని 310 ఎస్సీ వసతి గృహాలను మూసివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం విడ్డూ రంగా ఉంది. విజయనగరం జిల్లాలో 62 ఎస్సీ వసతిగృహాలుండగూ గత రెండు సంవత్సరాల్లో 27 వసతిగృహాలు ఎత్తివేశారు. మూడో ఫేస్ కింద ఈ ఏడాది 18 వసతిగృహాల మూసివేతకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ రేఖా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సీతానగరం, మరిపివస, పార్వతీపురం, బలిజిపేట, బొబ్బిలి, శంబర, సాలూరు, పాచిపెంట, తెర్లాం, విజయనగరంలో రెండు, నెల్లిమర్ల, వియ్యన్నపేట, కొత్తవలస, జివిల్ పురం, బీజే పురంలోగల వసతిగృహాలను ఈనెల 22లోగా మూసివేసి ప్రస్తుతం చదువుతున్న పిల్లలను దగ్గర్లో ఉన్న వసతిగృహాలకు లేదా రెసిడెన్షియల్ పాఠశాలలకు తరలించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నెల 17,18 తేదీల్లో టీసీలు తీసుకొని 19,20,21 తేదీల్లో దగ్గర్లో వసతిగృహాల్లోగాని గురుకుల పాఠశాలల్లోగాని చేర్చించి ఈ నెల 22 వాటికి డిప్యూటీ డైరెక్టర్లకు నివేదికలు అందజేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పశుపోషణ బహు భారం

**చుక్కలు అంటుతున్న ఎండు గడ్డి ధరలు పెరిగిన దాణాల ధరలు రైతన్నల దిగులు**

**రా.వా.ప్రతినిధి :** మండలంలో వేసవి ప్రతాపానికి పచ్చటిబీళ్లు మోడువారుతున్నాయి. పశువులకు పచ్చిక, తాగడానికి నీళ్లు లేక అల్లాడిపోతున్నాయి. ఎండుగడ్డి, దాణాల ధరలు అకాశన్నంటుతున్నాయి. మరోవైపు పచ్చటి భూములు సైతం రియల్ ఎస్టేట్ మాయాజాలం కారణం గా గ్రావెల్‌తో బాట పడుతున్న పాడిరైతులు పశువులను మేపలేక కబేళాలకు అమ్మకుంటున్నారు. వ్యవసాయ, పశుసంవర్ధకశాఖలు పాడిపశువులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల చేయక పోవడంతో వేసవి ప్రారంభంలోనే పశువులతో పాటు పాడిరైతులు ఎండసెగకు నీరసించిపోతున్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ట్రాక్టర్ ఎండుగడ్డి ధర రూ.8500 చేరడంతో వీరికి అనుబంధంగా దాణాల ధరలు కూడా పాడిరైతులకు భయ భ్రాంతులకు గరిచేస్తున్నాయి. పాల వ్యాపారంలో దేశీయంగా పోటీ పెరిగిపోత్నునందున చిన్నరైతులు పశుపెంపకంపై ఆసక్తి చూపడంలేదు.

**నీరు కరువే..**

పశువులకు నీటి సమస్య కూడా జటిలంగా మారింది. తాగటనికి సైతం పశువులకు నీరు అందని దుస్థితి నెలకొంది. మండల పరిధిలో ఉన్న వాగులు ఎండి పోవటం, భూగర్భజలాలు సైతం తగ్గిపోవటంతో పరస్థితి మరింత దిగజారింది. బోర్లు, బావుల్లో సైతం నీరు పశువులకు నీటి లభ్యత కూడా కష్టంగా మారింది.

**దిమ్మతిరిగే దాణాల ధరలు...**

గ్రామీణ రైతుల్లో ఎక్కువమంది పచ్చగడ్డి, ఎండుగడ్డి, జొన్న చొప్పా పశువులకు ఆహారంగా వాడతారు. పాడి పశువులకు బలవర్ధకమైన ఆహారంగా తవుడు, తెలగపిండి, పొట్టు, నూకలు, ఫీడ్ వాడతారు. వేసవి కారణంగా ఇటీవల వీటి ధరలు కూడా ఆకాశన్నంటుతున్నాయి. ప్రభుత్వం గతంలో పశుదాణా కోసం ఏర్పాటు చేసిన దాణా అందిరి రైతులకు అంద లేదు. క్వింటాల్ తవుడు ధర రూ.1600 నుండి 1800కు, పెసర పాటు రూ.1500



నుండి 2100 మిన పాటు రూ.1800 నుండి 1700 వరకు పెరిగాయి.జోన్న గోధుమపాటు, నూకలు ధరలు ప్రస్తుతానికి స్థిరంగా ఉన్నాయి. యాభై కిలోల ఫీడ్ రూ.680 నుండి 840కు చేరుకుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి పశువుల దాణా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకపోతే పశుపోషణ కష్టమని రైతులు వాపోతున్నారు.

# నాకలం- నాగళం ఆవిష్కరణ

రామకృష్ణ హిందు హైస్కూల్ నందు కరస్పాండెంట్ మల్లెల శ్రీనాథ్ చౌదరిగారి ఆధ్వర్యములో అంబేద్కర్ 126వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగింది.

అంబేద్కర్ విగ్రహాన్ని మల్లెల శ్రీనాథ్ చౌదరి సమకూర్చగా దానిని కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీమతి గద్దె అనురాధ ఆవిష్కరించారు. ఇదే కార్యక్రమంలో మల్లెల శ్రీనాథ్ చౌదరి అంకితంగా తుళ్ళూరు కళాశాలల మాజీ ప్రిన్సిపల్, ప్రస్తుత డి.ఇ.డి కళాశాల ప్రిన్సిపల్, గంజి పీటర్ సాల్మన్ రాజుగారి రచించిన "నా కలం- నాగళం" అండ్ "మా మాష్టారు" (కీర్తి శేషులు గంజి జయరావు మాష్టారు) గురించిన నూతన రచనను శ్రీమతి గద్దె అనురాధ గారు అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కె.లక్ష్మణరావు అధ్యక్షత వహించగా, ప్రముఖ దాత, ఇబ్రహీంపట్నం వాసి మల్లెల పద్మనాభరావు, అమరావతి, తుళ్ళూరు ప్రముఖులు, దళిత నాయకులు, ప్రముఖ గాయకులు జయరావు ఇతరులు స్థానికులు పాల్గొన్నారు.

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు రాష్ట్రవ్యాప్తంగా
విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం:9440662699
Email : Info@rajadhanivartalu.com

# శరీరానికి అలోవెరా పూతలు



'నిముషాల్లో పార్టీకి రెడీ అయిపోవాలా ? అయితే అలోవెరాను ఉపయోగించి చూడండి . ఇది చర్మానికి తక్షణ కాంతిని అందిస్తుంది. క్షణాల్లో మీకు కావలసిన మెరుపును ఇస్తుంది. అలోవెరా పూతలు తయారుచేసుకోవడం, ఉపయోగించడం రెండూ చిటెకెలో పనే. సహజమైన అందానికి సహజమైన ఉత్పత్తులను ఉపయోగించాలనుకుంటే అలోవెరాను మించింది లేదు. ఇందులో ఉండే పదార్థాలు చర్మంలో తేమ ఇంకిపోకుండా చేస్తాయి. వయస్సు పైబడిన ఛాయలను తగ్గిస్తుంది అందమైన చర్మం కావాలనుకుంటే మీరూ ఈ అలోవెరా పూతలు వేసి చూడండి'

**నిమ్మకాయతో కలిపి :** ఎండ వేడి, కాలుష్యం కారణంగా ముఖమంతా నల్లగా అయిపోయిందా. ముఖ భాగంపై నల్లని పొర కమ్మేసిందా ? అయితే కొంచెం అలోవెరా గుజ్జులో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి రాసుకోండి. పావుగంట తర్వాల గోరువెచ్చని నీటితో కడిగేయండి. మీకు వెంటనే ఫలితం కనిపిస్తుంది. ఇది నల్లని పొరను తొలగించడమే కాదు మంచి ఛాయను మీకు అందిస్తుంది.

**రాజ్‌వాటర్‌తో కలిపి :** గోధుమ రంగులో మచ్చులు, నల్లమచ్చలు, ముడతలతో వయస్సు పైబడిన ఛాయలు బాగా కనిపిస్తున్నాయా ? అయితే ఈ ప్యాక్ వేసి చూండి. కొంచెం అలోవెరా గుజ్జులో కొన్ని చుక్కల రోజ్‌వాటర్ కలిపి ముఖం, చర్మానికి పట్టించండి. పదిహేను నిముషాలు తర్వాత చల్లని నీటితో కడిగేయండి. క్రమం తప్పకుండా రోజూ ఇలా చేస్తూ ఉంటే ముడతలు, మచ్చలు పోతాయి.

**తేనెతో కలిపి :** మీది జిడ్డు చర్మమా ? మొటిమలతో బాధపడుతున్నారా ? అయితే అలోవెరా ప్యాక్ వేసి చూడిండి ఇది చర్మానికి పునరుత్తేజం తెస్తుంది. అలోవెరా కాడల నుంచి చివర్లు తొలగించి నీళ్ళల్లో వేసి ఉడికించండి. తర్వాత తీనిని మెత్తగా గుజ్జులా చేసి ఇందులో కొంచెం తేనె కలపండి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ భాగానికి బాగా పట్టించండి. 20 నిముషాలు తర్వాత కడిగేయండి తేనె చర్మంలో పేరుకున్న అదనపు నూనులను తొలగిస్తుంది.మృదువైన, మెత్తనైన చర్మాన్ని మీకు అందిస్తుంది.

**దోసతో కలిపి :** మంచి ఛాయ కావాలనుకుంటే ఈ ఫేస్ ప్యాక్ వేయండి కొంచెం అలోవెరా గుజ్జులో దోసరసం కలిపి ముఖానికి పట్టించి ఆరేవరకూ ఉంచండి. తర్వాత చల్లని నీటితో కడిగేయండి మీకు మంచి ఛాయ కనిపించడమే కాదు తాజాదనమూ ముఖంలో ఉట్టిపడుతుంది.

ఆరోగ్యం

# వేసవిలో మేను కోసం...

ఇంట్లో నుంచి బయటకు వస్తే చాలు ఎండ ధాటికి చర్మం కమిలిపోతూ ఉంటుంది. కొంచెం సున్నితమైన చర్మం ఉన్నవారి సంగతి ఇక చెప్పనక్కర్లేదు. ఈ బాధనుంచి తప్పించుకునేందుకు ఎక్కువమంది క్రీములను ఆశ్రయిస్తారు సీజన్‌ల వారీగా ప్రతికాలంలోనూ చాలామంది క్రీములు వాడుతుంటారు. చర్మం మృదువుగా, కాంతివంతంగా కనిపించాలంటే క్రీములు వాడక తప్పదని చెబుతుంటారు. ఈ క్రీములతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతోందంటే వీటిని ఎంతగా వినియోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కానీ ఇక్కడ మనం ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. మనం తీసుకునే ఆహారం, తాగే పానీయాల మీదనే మొత్తంగా మన ఆరోగ్యం, చర్మకాంతి ఆధారపడి ఉంటాయి. క్రీములతో మనకు వచ్చే దేమీ ఉండదు. ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా ఫ్యాషన్ మోజులో చాలామంది కాస్మొటిక్స్‌వైపు మొగ్గుతున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, ప్రధానంగా వయస్సు లక్షణాలను కనపడకుండా చేసేందుకు దోహదపడే ఆహార పదార్థాలు ఏవో తెలుసుకుందామా!

**యాంటీ ఆక్సిడెంట్ ఫుడ్**

నిత్య జీవితంలో మనకు ఎదురయ్యే అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని కాపాడేది యాంటీ ఆక్సిడెంట్ ఫుడ్. ఆకుపచ్చని రంగు కూరగాయల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఎరుపు, పసుపు రంగు క్యాప్సికం, చిలకడదుంపలు, టామాటా, బెర్రీ, ఇవి అపారం, గ్రీన్ టీ, అల్లంలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. తాజా పండ్లు, కూరగాయలను నిత్యం తీసుకుంటే చర్మం సహజ కాంతిని సంతరించుకుంటుంది.

**విటమిన్ సి**

ఇది కూడా చర్మానికి ఎలాంటి హాని కలగకుండా సంరక్షిస్తుంది. ఇందులోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. దెబ్బతిన్న కణజాలానికి మామూలు రూపునివ్వడంలో దీని పాత్ర అమోఘం. నిమ్మలాంటి సిట్రస్ జాతి పండ్లతో పాటు విటమిన్ సీ ఎక్కువగా ఉండే క్యాప్సికం, కివి పండులాంటి ఇతర ఆహారాన్ని నిత్యం తీసుకుంటే చర్మం గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదు. విటమిన్ సీ నిత్యం తీసుకునే మహిళల చర్మం ముడతలు పడే అవకాశం చాలా తక్కువ అని పరిశోధనల్లోనే తేలింది. వయస్సుమీరిన తర్వాత కూడా చర్మం పొడిబారకుండా ఉండాలంటే విటమిన్ సీ చాలా అవసరం

**జింక్ :**

చర్మం ఆరోగ్యానికి జింక్ బాగా దోహదపడుతుంది. అనేక రకాలుగా చర్మం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. గుమ్మడికాయ గింజల్లో జింక్ ఎక్కువగా ఉంటుంది. రోజుకి ఆరు నుంచి ఎనిమిది గ్లాసుల నీరు తాగడం, మంచి నిద్ర ఉదయం నీరెండలో కొద్ది సేపు ఉండడం ఇవన్నీ చర్మానికి మేలు చేసేవే. ఆవిసెగింజల ఆయిల్, ఆలివ్, అవకాడో ఆయిల్ చర్మానికి మెరుపుని, మృదుత్వాన్ని ఇస్తాయి.







# సపోటాతో ఆరోగ్యం



వేసవి సీజన్‌లో వచ్చే పండ్లలో సపోటా ఒకటి. తినడానికి తియ్యగా ఉంటుంది. చూడడానికి ఆకర్షణీయంగా ఉంటుంది. ఇందులో గుజ్జు జారుగా ఉంటూ పెద్దవాళ్ళూ తినేందుకు వీలుగా ఉంటుంది. సపోటాను అలాగే తినడానికి ఇష్టపడని వారు జ్యూస్‌ల రూపంలోనూ తీసుకోవచ్చు. అన్ని రకాల పండ్ల మాదిరిగానే దీనివల్ల మన దేహానికి చాలానే ఉన్నాయి. దీనిని సౌందర్య ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. దీనిని సౌందర్య పోషణకు వాడుకోవచ్చు. పోషణకూ వాడుకోవచ్చు. ముఖ్యంగా ముఖం మీద ముడతలు పోగొట్టుకోవాలనుకునేవారు ఈ సపోటాను ఎక్కువగా తినాలని సూచిస్తున్నారు నిపుణులు. వయస్సు మించిన రోజు ఒక సపోటా పండు తినండి అని సూచిస్తున్నారు. ఇది వయస్సు పై బడిన ఛాయలను సమర్థవంతంగా తొలగిస్తుంది. సపోటాలోని యాంటీఆక్సిడెంట్లు ముఖం మీద ముడతలను నివారిస్తాయి. సపోటా పండులో గుజ్జు తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. కంటి ఆరోగ్యానికి దోహదపడుతుంది. ఇందులో అధికంగా ఉండే విటమిన్ ఏ వృద్ధాప్యంలో కంటిచూపు కోల్పోకుండా చేస్తుంది. సపోటా మన మూత్రపిండాల్లో ఏర్పడే రాళ్ళు తొలగిసపోయేలా. చేస్తుంది. నిద్రలేమి, ఆందోళనను తొలగిస్తుంది. ఇలాంటి లక్షణాలు, జబ్బులతో బాధపడేవారు సపోటాను ఎక్కువగా తీసుకుంటే త్వరలోనే సాధారణ స్థితికి వస్తారు. ఇందులో సమృద్ధిగా ఉండే కాల్షియం, పాస్ఫరస్, ఐరన్ ఎముకలను గట్టిపరుస్తాయి. ఎముకల పెరుగుదలకు తోడ్పడతాయి. సపోటాలో పిండి పదార్థాలతో పాటు అవసరమైన ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.ఇవి పాలిచ్చే తల్లులు, గర్భిణులకు అవసరంస పోటావారికి గొప్ప ఉపయోగక రమవుతుందని ఆరోగ్య నిపుణులుచెబుతున్నారు. చిన్న పిల్లల నుంచి ముసలివాళ్ళ వరకూ అందరూ తినదగ్గ, తినడానికి యోగ్యమైన పండు సపోటా. ఈ కాలంలో వచ్చే ఈ సపోటాను కంటి నిండా, కడుపు నిండా లాగించండి. పూర్తి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోండి.

## హిమాలయ పురుషుల ఫేస్ వాష్

**హైదరాబాద్ :** పురుషుల కొరకు యాక్టివ్ స్పోర్ట్స్ షేస్ వాష్‌ను హిమాలయ డ్రగ్ కంపెనీ మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. టి 20 ఫ్రాంచైజీ రాయల్ ఛాలెంజర్స్ భాగస్వామ్యంతో దీనిని విడుదల చేసింది. ఆర్‌సిబి ఆటగాళ్లు దీనికి ప్రచారాన్ని నిర్వహిస్తారు. ఔషధ విలువలు కలిగిన అరెంజ్, పుదినా, రెడ్ గిన్సెంగ్‌తో ఈషేస్ వాష్‌ను రూపొందించారు. జిడ్డు, చెమట, మురికిని ఈ షేస్ వాష్ క్షణాల్లోనే పోగొట్టి చర్మానికి నిగారింపును ఇస్తుంది. ప్రకృతిసిద్ధ వనమూలికలతో దీనిని తయారు చేసినట్లు సంస్థ వ్యాపార విభాగాపతి రాజేష్ కృష్ణమూర్తి తెలిపారు. సబ్బును దూరంగా ఉంచవచ్చు.50 మి,లీ 100 మి.లీ ప్యాక్‌లలో ఫేస్ వాష్ అభిస్తుంది. దీని ధర రూ.85 నుండి రూ.160 వరకు ఉంది. 1930లో హిమాలయ డ్రగ్ కంపెనీ ఏర్పడింది. ఆయుర్వేద మూలికల ప్రయోజనాలను అందరికి అందించాలనే సంకల్పంతో రకరకాల ఔషధాలను ప్రజలకు అందిస్తోంది.

## 8.రూ.249కే 300 జీబీ డేటా!

**ఢిల్లీ :** రిలయన్స్ జియో ఆఫర్ల నుంచి తట్టుకుని నిలబడేందుకు మిగతా టెలికాం సంస్థలు కూడా కొత్త ఆఫర్లును ప్రకటిస్తున్నాయి. తాజాగా ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్.. బ్రాడ్ బ్యాండ్ వినియోగదారుల కోసం సరికొత్త ఆఫర్‌ను ప్రకటించింది. కొత్తగా చేరే వినియోగదారులకు రూ.249కే నెలకు 300జీబీ డేటాతో పాటు రాత్రిపూట ఉచిత కాల్స్ అందిస్తున్నట్లు వెల్లడించింది. రాత్రి 9 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకూ ఉచిత వాయిస్ కాల్స్‌ను వినియోగించుకోవచ్చు. ఈ పథకంలో భాగంగా రోజుకు 2 ఎంబీపీఎస్ వేగంతో 10 జీబీ డేటాను వినియోగదారులకు అందించనుంది. ఒక వేళ రోజులో ఇచ్చిన డేటాను వాడుకోకపోతే మిగిలిన డేటా తరువాతి రోజు కూడా వాడుకునే వెసులు బాటును బీఎస్ఎన్ఎల్ కల్పిస్తోంది. ఈ ఆఫర్ గడువు 6 నెలల మాత్రమే అని... తరువాత నెలకు రూ.499 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని సంస్థ పేర్కొంది. జమ్ముకశ్మీర్, అండమాన్-నికోబార్ మినహా దేశంలోని అన్ని సర్కిళ్లలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని బీఎస్ఎన్ఎల్ అధికారులు చెప్పారు.

## ప్రతి లక్ష మందికి 137 మందికి పోలీసులు : కేంద్రం

**న్యూఢిల్లీ :** దేశంలో ప్రతి లక్ష మంది ప్రజల భద్రతకు 137 మంది పోలీసు సిబ్బంది ఉన్నట్టు పార్టమెంటులో ప్రభుత్వం తెలిపింది. అలాగే మొత్తం 298 వీఐపీ,వీవీఐపీలను కూడా వివిధ కేటగిరీల కింద భద్రతను కేటాయించినట్టు తెలిపారు. లోక్‌సభలో హోంశాఖ సహాయమంత్రి హన్సరాజ్ జీ అహిర్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ,దేశంలో 2016 జనవరి నుంచి (ప్రతి లక్షల మంది జనాభా కింద) పోలీసు-పబ్లిక్ నిష్పత్తి 180.59 అని తెలిపారు. వీవీఐపీల భద్రతపై మాట్లాడుతూ, మొత్తం 298 మందిలో 26 మందికి 'జడ్ ప్లస్' 8 మందికి 'జడ్',144 మందికి 'వై ప్లస్', ఇద్దరికి 'వై', 68 మందికి 'ఎక్స్' కేటగిరిల్లో కేంద్రం భద్రత కేటాయించిందని తెలిపారు.

## కామాక్షీ పీఠంలో వైభవంగా లక్ష కుంకుమార్చన

**రా.వా.ప్రతినిధి,అమలాపురం -ఏ.తేజ :** శ్రీకామాక్షీ పీఠంలో మహాసంస్థాన స్వర్ణోత్సవాల్లో భాగంగా పీఠాధిపతి కామేశమహర్షి ఆధ్వర్యంలో లక్ష కుంకమార్చన వైభవంగా నిర్వహించారు. మహాసంస్థానంలోని శ్రీకామాక్షీ రత్నకల్యాణ మండపంలో కామేశమహర్షి పర్యవేక్షణలో తోపెల్ల పవన్‌కుమార్ యాజ్ఞికంలో పీఠ ఉత్తరాధికారి, హిందూ ధర్మరక్షణ సమితి కార్యదర్శి గాదె శ్రీనివాసరావు నేతృత్వంలో ఈ లక్ష కుంకుమర్చాన పూజా కార్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన శ్రీబాలత్రిపుర సుందరి చంద్రమౌళీశ్వరుల లక్ష బిల్వార్చన సంఘం ఆధ్వర్యంలో కామాక్షీ దేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చనను జరిపించారు. శ్రీకామాక్షీదేవి పంచలోహ విగ్రహాన్ని ప్రతిష్ఠించి శ్రీసూక్త, దుర్గాసూక్త విధానంలో పంచామృతాలు, పలు రకాల పండ్ల రసాలతో అమ్మవారికి అభిషేకాలు జరిపించారు.



## అమలాపురం తహసీల్దార్‌గా బేజీ జ్ఞానాంబ

**రా.వా ప్రతినిధి,అమలాపురం -ఏ.తేజ :** అమలాపురం తహసీల్దార్‌గా బేబీ జ్ఞానాంబ బాధ్యతలు స్వీకరించారు. పి.గన్నవరం మండలంలో తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై అమలాపురం వచ్చారు. పదిహేను సంవత్సరాలుగా ఆమె తహసీల్దార్‌గా పనిచేస్తూ వివిధ మండలాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకూ ఆమె అల్లవరం, ఐ.పోలవరం, ముమ్మిడివరం, సఖినేటిపల్లి, ఆత్రేయపురం, పి.గన్నవరం మండలాల్లో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించారు. అలాగే కృష్ణా జిల్లాలో కూడా ఆమె తహసీల్దార్‌గా పనిచేశారు. ఆమె ప్రజలకు చేసిన ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం అమలాపురం బదిలీ చేసింది. అమలాపురం తహసీల్దార్‌గా బదిలీపై వచ్చిన ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే తన లక్ష్యమని తెలిపారు.

# అంగన్‌వాడీలకు వేతన బకాయిలు చెల్లించాలి

**రా.వా. ప్రతినిధి,విజయవాడ :** ఏపీ అంగన్‌వాడీ కార్మికులకు గత 5 నెలలుగా చెల్లించాల్సిన తక్షణమే మంజూరు చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. రాష్ట్ర కౌన్సిల్ సమావేశం దాసరి నాగభూషణరావు భవన్‌లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.హరిక్రిష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎఐటీయూపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే సమయంలో ఎమ్మెల్యేల టీఏ, డీఏలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు, సమావేశాలు సజావుగా సాగాయని రూ.75 వేల గిఫ్ట్ కూపన్లు ఇచ్చి ప్రజాధనాన్ని తగలేసిన ప్రభుత్వం రెక్కాడితే డొక్కాడని కార్మికులను మాత్రం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. అంగన్‌వాడీ కార్మికులు రోజువారీ కార్యకలాపాల్లో భాగంగా తల్లీబిడ్డలకు సేవలందిస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారం చేర్చేవారికి 5 నెలలుగా వేతనాలు, ఏడెనిమిది నెలలుగా నిర్వహణ బిల్లులు ఇప్పటి వరకు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. దీనివల్ల వర్కర్స్,హెల్పర్స్ కుటుంబాలను పోషించు కోలేక,కేంద్రాలను నిర్వహించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పొరుగు రాష్ట్రమైన తెలంగాణా ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్‌కు రూ.10,500, హెల్పర్స్‌కు రూ.6 వేలుగా వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంటే,మన రాష్ట్రంలో మాత్రం సీఎం చంద్రబాబు అంగన్‌వాడీ కార్మికులపై సీతకన్న వేశారని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే బకాయి వేతనాల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఆర్.రవీంద్ర నాద్ మాట్లాడుతూ ప్రస్తుతం అంగన్ వాడీ కేంద్రాలను పటిష్టపరిచేందుకు ఇటీవల ప్రభుత్వం వర్కర్స్‌కు ఇచ్చిన స్మార్ట్‌ఫోన్లు చిన్నవిగా ఉన్నందున 10 వ తరగతి విద్యార్హత కలిగి 50 సంవత్సరాలు పైబడిన వర్కర్స్ వీటిని ఉపయోగించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ చిన్నారులకు వేసవి శెలవులు (టేక్‌హోమ్ రేషన్)తో ఇవ్వాలని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత మాట్లాడుతూ వర్కర్స్, హెల్పర్స్ ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని, ప్రీస్కూల్ సిలబస్ మెటీరియల్ వెంటనే సరఫరా చేయాలని, కార్మికులకు యూనిఫారాలు ఇవ్వాలని, బయోమెట్రిక్ ద్వారా బియ్యం, పప్పులు, నూనెలు, రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సబ్సిడీతో సంబంధం లేకుండా గ్యాస్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ శ్రామిక మహిళా ఫోరమ్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మీదేవీ మాట్లాడుతూ వెట్టిచాకిరీ చేస్తున్న అంగన్‌వాడీ కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ప్రభుత్వం స్పందించకపోతే అంగన్‌వాడీ కార్మికులకు మద్దతుగా రాష్ట్రంలోని శ్రామిక మహిళలంతా ఆందోళనకు సిద్ధమౌతారని హెచ్చరించారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుగుణమ్మ,చిన్నమ్మ,ప్రేమ, హెల్డా ఫ్లారెన్స్,ఆర్గనైజింగ్ సెక్రటరి మంజులా, కళావతి,రేణుక,వైజయంతి, చెంగయ్య పాల్గొన్నారు.

## ఐటీ,తయారీ రంగాల్లో 6 లక్షల ఉద్యోగాలు

### మంత్రి నారా లోకేష్



**రా.వా.ప్రతినిధి, విజయవాడ:** రాబోయే రోజుల్లో ఐటీలో లక్ష మాన్యుఫాక్చరింగ్ రంగంలో 5 లక్షలు కలిపి మొత్తం ఆరు లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. విజయవాడ గురునానక్ కాలనీలో కేజే సిస్టమ్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ఐటీ కంపెనీ ఎక్స్‌టెన్షన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరం క్రితం కేజే సిస్టిమ్స్ విజయవాడలో వంద మందికి ఉద్యోగాలు కల్పించే కంపెనీగా ఏర్పాటై క్రమేపీ 250 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి చేరిందన్నారు. 2014 వ సంవత్సరంలో జాబు రావాలంటే బాబు రావాలనే నినాదంతో అధికారంలోకి వచ్చామని దానిని సార్థకం చేస్తామన్నారు. విజయవాడలో చుట్టూ మాగాణి పొలాలు తప్ప చెప్పుకోదగ్గ ఐటీ ఇండస్ట్రీస్ ఏమిరాలేదన్నారు. విజయవాడలో ప్రముఖ ఐటీ కంపెనీలు రావాల్సి వుందన్నారు. ఇప్పటికే హెచ్‌సీఎల్ లాంటి కంపెనీలు తమ శాఖలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయన్నారు. విశాఖపట్నంలో ఐటీకి సంబంధించి మిలీనియం టవర్స్ త్వరలోనే పూర్తవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చిన్న,మధ్య తరహా ఐటీ కంపెనీలను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ -హెల్త్ కు సంబంధించి రాష్ట్రంలో ఇనీషియేటివ్ కల్పిస్తామన్నారు. టెక్నాలజీ అంటే సామాన్యులకు అందుబాటులోకి రావాలని అప్పుడే దానికి విలువ వుంటుందన్నారు. ఐఓటీలో భాగంగా సెన్సర్స్,ఐవీఆర్ఎస్ వంటి సాంకేతికాంశాలను వాడుతామన్నారు. నాలెడ్జి ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్,బిజినెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు.


# అలిగిన తమ్ముళ్ల అసంతృప్తి సెగలు

### అనంతపురం తమ్ముళ్ల నివురుగప్పిన నిప్పులా గ్రూపు విభేదాలు

**అనంతపురం బ్యూరో :** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ సమయంలో అధికార పార్టీలో రగిలిన అసంతృప్తి సెగలు అనంతపురం జిల్లాలో ఇంకా చల్లారలేదు. అసమ్మతివర్గం ఆజ్యం పోస్తోంది. ఇది అధికాపార్టీకి తలనొప్పిగా మారింది. మంత్రివర్గంలో చోటుకోసం చివరివరకూ ప్రయత్నించి విఫలమైన తాజా మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి, ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారధి తీవ్ర మనస్తాపంలో ఉన్నారు. తాజా మంత్రివర్గంలో చోటు సాధించిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తొలిసారి జిల్లాకు వచ్చిన సందర్భంలో కూడా వీరు కనపించలేదు. అనంతపురం, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో సాగిన మంత్రి కాలవ పర్యటనలో అధికారులు, చిన్నచిన్న నాయకులంతా కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కానీ, మరో ఇద్దరు అధినాయకులు కానీ ఎక్కడా కానరాకపోవడంపై పార్టీవర్గాల్లో చర్చనీయాంశమైంది. పరిటాల సునీత కొత్త మంత్రివర్గంలో మరోసారి చోటు దక్కించుకోవడంతో ఆమె వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు. అయితే ధర్మవరం ఎమ్మెల్యేతో పరిటాల వర్గీయులు బహిరంగం ఎమ్మెల్యేతో పరిటాల వర్గీయులు బహిరంగంగానే విభేదాలున్నాయి. ఇది కూడా పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. 2019లో జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ టీడీపీ జెండా ఎగురవేస్తామంటూ జిల్లా అధ్యక్షుడు అమరావతిలో లోకేష్‌కు భరోసా ఇచ్చారు. అయితే పెనుకొండ నియోజకర్గంలో ఆయన అనుచరులంతా తమ నేతకు మంత్రిపదవి ఇవ్వలేదని అధిష్టానంపై అలిగారు. నామినేటెడ్, ఎంపీపీ, జెడ్పీటీసీ ఎంపీటీసీ, సర్పంచ్ పదవులకు, పార్టీ పదవులకు రాజీనామాలు చేశారు. బుజ్జగింపుల తర్వాత తాత్కాలికంగా వీరంతా ఉపసంహరించుకున్నా భవిష్యత్తులో ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనని విశ్లేషకులు భావిస్తున్నారు. హిందూపురంలో ఎమ్మెల్యే పీఏ వ్యవహారం ఇంకా కొలిక్కిరాలేదు. ఇక్కడ కూడా బలమైనవర్గం అసమ్మతి ఉంటోంది. కదిరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాష తనకు మంత్రి పదవి దక్కలేదని కినుకతో ఉన్నారు. టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ తనవర్గాన్ని ఎమ్మెల్యేకు పోటీగా ఉంచారు. ధర్మవరంలో పరిటాల, వరదాపురం వర్గాల మధ్య పోటీ నెలకొంది. అనంతపురంలో ఎంపీ జేసీ వర్సస్ ఎమ్మెల్యే వైకుంటం ప్రభాకర్‌చౌదరి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. శింగవమల, గుంతకల్లు, మడకశిర నియోజకవర్గాల్లో అసమ్మతి లేకపోయినా, సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేయలేకపోతున్నారనే వాదన ఉంది. జిల్లాలో నివురుగప్పిన నిప్పులా ఉంటున్న అసమ్మతిని చల్లార్చి సమస్వయంతో ముందుకు సాగాలని ఇటీవల సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్ధేశం ఇచ్చినట్టు పత్రికల్లో వచ్చింది. వీరి ప్రయాత్నాలు ఎంత వరకు ఫలిస్తాయో వేచిచూడాలి.

# ఈవీఎంలు మాకొద్దు..

- పేపర్ బ్యాలెట్ల కోసం డిమాండు
- ఈసీతో 16 పార్టీల ప్రతినిధుల భేటీ



**న్యూఢిల్లీ :** వచ్చే ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ఈవీఎంలు వద్దంటూ ప్రతిపక్షాలు డిమాండు చేస్తున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ నేతృత్వంలో 16 ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు ఈసీతో భేటీ అయ్యారు. ప్రజలతో పాటు రాజకీయ పార్టీలు సైతం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) లపై నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయినట్లు తెలిపారు. తాజా ఎన్నికల్లో వీటికి బదులు పేపర్ ట్రయిల్ ఆఫ్ ఓటింగ్ (వీవీపీఏటీ) లేదా పేపర్ బ్యాలెట్లకు అనుమతినివ్వాలని కోరారు. కాంగ్రెస్, వామపక్షాలు, తృణమూల్ కాంగ్రెస్, నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ,డీఎంకే, బీఎస్పీతో పాటు మొత్తం 16 ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు పోల్‌ప్యానల్‌తో భేటీ అయ్యారు. ఫిబ్రవరి- మార్చి నెలల్లో జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దఎత్తున ఈవీఎంల టాంపరింగ్ జరిగిందని ఆరోపించారు. వివిధ రాష్ట్రాల్లో ఆదివారం జరిగిన ఉప ఎన్నికల్లోనూ ఈవీఎంలను దుర్వినియోగపర్చినట్టు పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల్లో జరిగినదానిని బట్టి అటు ప్రజలు ఇటు రాజకీయ పార్టీలకు ఈవీఎంలపై విశ్వాసాన్ని కోల్పోయారని, పేపర్ బ్యాలెట్లను తిరిగి ప్రవేశపెట్టాలని ఈసీని కోరామని కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్, కబిల్ సిబల్, సీపీఐ నాయకలు డి.రాజా, డీఎంకే నేత టి.శివలు తెలిపారు. భేటీ అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. '16 పార్టీల ప్రతినిధులు ఈవీఎంలపై తమ అభిప్రాయాలను ఈసీకి వెల్లడించారు. స్వేచ్ఛాయుతంగా నిష్పాక్షికంగా ఎన్నికలు జరగాలంటే ఈవీఎంలను తొలగించాలని కోరాం.' అని నేతలు అన్నారు. కాంగ్రెస్ నేత ఆనంద్ శర్మ మాట్లాడుతూ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తామని,త్వరలోనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఈసీ హామీనిచ్చిందని చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీ చెప్పదలచిన దానిని ఈసీ ఓపిగ్గా విన్నారని, అందరి సమస్య దాదాపు ఒక్కటేనని, ఎవరికీ ఈవీఎంలపై భరోసా లేదని అన్నారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్, మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీలు 'టంపర్ ప్రోన్' ఈవీఎంలకు బదులుగా పాత పద్ధతి అయిన పేపర్ బ్యాలెట్ల కోసం గట్టిగా డిమాండు చేస్తున్నాయి. ట్యాంపరింగ్ నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి,ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ బీజేపీకి సహకిరంచారంటూ పోల్ ప్యానల్‌ను నిందించారు. ఈవీఎంలు సక్రమంగా పనిచేయలేదనడంలో వాస్తవం లేదు. బీజేపీని గెలిపించేందుకు టాంపరింగ్ జరిగింది, ఇతర పార్టీల ఓట్లు సైతం బీజేపీ ఖాతాలోకి చేరిపోయాయని కేజ్రీవాల్ మండిపడ్డారు. ఈవీఎంల విషయంలో టెక్నికల్ పరిశీలన అవసరమని ఈసీ పేర్కొన్నట్టు ఆనంద్ శర్మ తెలిపారు. ప్రపంచ దేశాల్లో చాలా వరకు పాత పద్ధతైన పేపర్ బ్యాలెట్లను వాడుతున్నారని అన్నారు. అనంతరం వారు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కలిసి 15 అంశాలతో కూడిన మెమోరాండాన్ని సమర్పించారు. అందులో అనేక వివాదాస్పద బిల్లులను ద్రవ్య బిల్లులుగా మార్చడం, ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలు..గోవధపై నిషా, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యపెట్టడం, పెరుగుతున్న అసహనం వంటి పలు అంశాలు ఉన్నాయి.




## ఇంత ఎండల్లో స్వైన్ ఫ్లూ ..?

- 39డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ బతుకుతున్న వైరస్
- ఆందోళనలో వైద్యులు
- పరిశీలిస్తున్న వైరాజీ నిపుణులు



**కాకినాడ :** తక్కువ ఉష్ణోగ్రత ప్రదేశాల్లో మాత్రమే సంచరిసే వైరస్ .. ఎక్కువ ఉష్ణోగ్రతల వద్ద కూడా ఎలా బతగలుగుతుంది ...? వైరస్ బలపడుతోంది...?జన్యుపరంగా మ్యూటేషన్‌కు లోనయిందా... లేదూ కొత్త వైరస్ ఏమైనా వ్యాప్తి చెందుతుందా ...? రాష్ట్రంలో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో స్వైన్ ఫ్లూ కేసులు పాజిటిల్ రావడం ఒకింత ఆందోళన గురిచేసే అంశమని కాకినాడ ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాఘవేంద్రరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. వ్యాప్తి చెందుతున్న సైన్‌ఫ్లూ విషయం ఆంధ్రా యూనివర్సిటీ వైరాలజీ విభాగానికి తెలియచేసినట్టు వెల్లడించారు. శీతాకాలంలో రాత్రి సమయంలో మాత్రమే నమోదయ్యే 12 నుంచి 14 ఉష్ణోగ్రత వద్ద మాత్రమే ఉండే స్వైన్‌ఫ్లూ 39 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సమయంలో వ్యాప్తి చెందడం ఆందోళనకరమైన అంశమే అని తెలిపారు. కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో ఇప్పటివరకు రెండు స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు నమోదు కాగా రామచంద్రపురం, దేవరపాలెంకు చెందిన విజయలక్ష్మి చిక్సిత తీసుకుని వెళ్లిపోయిందన్నారు. రామచంద్రపురం కు చెందిన బాలపార్వతి (28) కి పాజిటివ్ రాగా ఆమెకు చికిత్సనందిస్తున్నా మపి తెలిపారు. బాలపార్వతి కొడుకు ఏ.బాబూరావు (7) అప్పన పల్లికి చెందిన భవాని , రామచంద్రపురంకు చెందిన బీఎం రాజు (42), కాకినాడకు చెందిన లీలావతిలు ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నారన్నారు. నలుగురి నేషల్ స్వాప్, ఓరల్ స్వాప్ తెలిపారు. అక్కడ రియల్ టైమ్ పీసీఆర్ లోపెట్టి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గతంలో హైదరాబాద్ లోని ఐసీఎంకు పంపిచాల్సి ఉండేది కానీ ఇప్పుడు విశాఖకు పంపడం ద్వారా త్వరితగతిన రిపోర్టులు వస్తున్నాయని డాక్టర్ రాఘవేంద్రరావు తెలిపారు. ఇవే కాకుండా జిల్లాలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో కేసులు నమోదవుతున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ నిర్ధారణ అయినట్టు ఎవరూ అధికారికంగా వెల్లడించలేదని తెలిపారు. కాకినాడ ఆస్పత్రికి వచ్చిన కేసులన్నీ పరిష్కారం చేస్తున్నామన్నారు.

## తాటి బెల్లం



ఒకప్పుడు ఆరోగ్యంకోసం తాటిబెల్లాన్ని విరివిగా వాడేవారు. ప్రస్తుతం ఉన్న బెల్లంలో క్లోరిన్ ఎక్కువగా వాడటంవల్ల చూడటానికి ఇంపుగా ఉండే రంగు వస్తుంది. తాటిబెల్లాన్ని శాస్త్రీయంగా తయారు చేయడంతో ఎక్కువ పోషకాలు ఉంటాయి. దీంతో రక్తహీనతకు చెక్ చెప్పవచ్చని డాక్టర్లు చెబుతున్నారు. విజయవాడలో కోర్టు రోడ్డులో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నుంచి వచ్చిన శ్రీను సైకిల్‌పై తాటిబెల్లం అమ్ముతూ కనిపించాడు. రాజధాని వార్తలు ఆయన్ను కలవగా తాటిబెల్లాన్ని తాటి కల్లుతో తయారు చేస్తారని, షుగరుకు, బీపీని తగ్గించడానికి తాటిబెల్లం పనికి వస్తుందన్నారు. రోజంతా కష్టపడి అమ్మితే రూ.300 నుండి రూ.400 వస్తుదన్నాడు. తాను దీన్నే బ్రతుకుదెరువుగా ఎంచుకున్నానని, ఆయన ఇద్దరు పిల్లలు ప్రభుత్వ స్కూలో చదువుతున్నారు. విజయవాడలోని వివిధ సెంటర్‌లలో తాటిబెల్లంను అమ్ముతానన్నారు. మొకాళ్ల నెప్పులు, కాళ్ల నెప్పులు తగ్గుతాయని, బాలింతలకు బలవర్ధకంగా ఉండటానికి తాటిబెల్లం ఉపయోగిస్తారని ఆయన చెప్పారు. నాణ్యమైన తాటిబెల్లంకోసం 7730021552కు సంప్రదించవచ్చన్నారు.

## ఫస్ట తారీఖునే జీతాలు చెల్లించాలి : కత్తి

**రా.వా.ప్రతినిధి ; (విజయవాడ) :** ప్రతి నెల ఒకటో తారీఖుఏ ఎయిడెడ్, మోడల్ స్కూట్ టీచర్లు అధ్యాపకులకు జీతాలు చెల్లించే విధంగా ఉత్తర్వులు విడుదల చేయాలని హెచ్‌ఆర్డీ మంత్రి గంటా శ్రీనివాసరావును ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసిహరెడ్డి కోరారు. నగరంలో ఎమ్మెల్సీలతో జరిగిన సమావేశంలో జూన్ నాటికి సర్వీసు రూల్స్ సాధించాలని, ఉపాధ్యాయ సంఘాల ప్రతిపాదనలు ప్రకారమే బదిలీలు, రేషనలైజేషన్ నిబంధనలు ఉండాలని కోరారు. అలాగే సీపీఎస్, 2008 హామీ పత్రాల టీచర్లు కేబీజీలు, కాలేజీ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతి వేసవిలో బదిలీలు జరిగే విధంగా శాశ్వత ఉత్తర్వులు, పర్యవేక్షణాధికారి పోస్టుల పెంపు, ఒప్పంద అధ్యాపకుల తదితర సమస్యలతో పాటు బోధనేతర సిబ్బంది నియామకం చేపట్టాలన్నారు. బాలికలకు ప్రసుత్తం ఇస్తున్న స్కర్ట్ స్థానంలో పంజాబీ డ్రెస్ ఇవ్వాలని కోరారు. టీచర్ల బదిలీలు, రేషనలైజూషన్‌పై 18 లేదా 19వ తేదీన సంఘాలు, ఎమ్మెల్సీలతో ప్రస్తుతం సమావేశం ఏర్పాటు చేసేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖాధికారులు తదితరులు హాజరయ్యారు.

## తడారే గొంతులకు తాటి ముంజలు



**భట్టిప్రోలు :** వేసవి తాపంనుంచి కాపాడడంలో సంజీవనిగా పనిచేసే తాటి ముంజలు చరిత్ర ఈనాటిది కాదు . తాటి ముంజలంటే ఇష్టపడనివారు ఉండక పోవచ్చును. వేసవికాలంలో మాత్రమే లభించే తాటి ముంజలు తినడం వలన ఒంటికి చలువచేయడంతో పాటు ఎన్నో పోషక విలువలు, ప్రోటీన్లు పొందవచ్చు. లేత తాటిముంజలు నోట్లో వేసుకోగానే కరిగిపోతాయి. తెల్లటి ఆకారంలో మిలమిల మెరిసే ముంజులు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి, జీర్ణ క్రియను వేగవంతం చేయడానికి తోడ్పడతాయని వైద్యులు చెబుతున్నారు.. అంతేకాక తడారే గొంతులకు దప్పికను తీర్చేశక్తి ముంజలలో ఉంది. కొబ్బరినీటిని మరిపించే తీయటి ద్రవం వీటిలో ఉండడ ఉంటుంది. వీటిని తింటే వేసవి ఎండకు కొల్పోయిన శక్తి తిరిగివస్తుంది. వేసవిలో వచ్చే సెగ గడ్డలను తొలగించడంతోపాటు మూత్రసంబంధ వ్యాధుల నివారణకు ఔషధ గుణాలువ వీటిలో ఉన్నాయి. ఈ ముంజలలో పిండి పదార్థాలు, కాల్షియం, శక్తి ఆమ్లాలు, విటమిన్ – బి, ఐరన్ లబిస్తాయి. షుగర్ వ్యాధిగ్రస్తులకు, గుండె జబ్బులు వారికి, స్థూలకాయులకు తాటిముంజలు మేలు చేస్తాయి. ఇంతటి ప్రాదాన్యత కల్గిన తాటిముంజలను అన్ని వయస్సులవారు ఇష్టపడతారు.ఇవి మండలంలోని పల్లెకోన, తాతా వారిపాలెం, పటమాటవారిపాలెం గ్రామాల్లో విరివిగా దొరుకుతయి. పల్లెకోన గ్రామానికి చెందిన పలువురు రేపల్లే – తెనాలి రేపల్లే – గుంటూరు, రేపల్లె – సికింద్రాబాద్ పాసింజర్ రైళ్ళలో రేపల్లే నుంచి తెలినాలి వరకూ ప్రయాణించి ఆరు ముంజలు పది రూపాయలకు విక్రయిస్తుంటారు. తాతావారిపాలెం, పడమటవారిపాలెం గ్రామాలకు చెందిన వారు మండలంలోని పలు గ్రామాలలో తిరుగుతూ అమ్మకాలు సాగిస్తుంటారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ వరకు తాటి ముంజల విక్రయాలు సాగిస్తూ జీదనోపాధిని పొందుతారు.

## న్యాయం కోసం 'లంక' రైతాంగం పోరుబాట

### జీఓ.41 రద్దుకు 1,600 దళిత కుటుంబాలు డిమాండు

స్పెషల్‌కరస్పాండెంట్ : అమరావతి రాజధాని భూసమీకరణ (ఎల్‌పీఎస్‌లో) తమకు వాటిల్లుతోందని లంక దళిత రైతాంగం ఆందోళన చెందుతున్నారు. కృష్ణానదీ తీరం వెంబడే లింగాయపాలెం, ఉద్దండరాయపాలెం, రాయపూడి గ్రామాల్లో విస్తరించిన 15 లంక భూముల్లో అనాదిగా వ్యవసాయం, ఉద్యాన పంటల సాగుతో జీవనం సాగిస్తూ సుమారు 1,600 దళిత కుటుంబాలు ఉన్నాయి. భూసమీకరణలో భాగంగా ఈలంక లను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓ 41ని జారీ చేసింది. జల పర్యాటకాన్ని (వాటర్ టూరిజం) అభివృద్ధి చేయడానికి ఈలంకలు బాగా ఉపయోగపడతాయనేది రాష్ట్ర ప్రభుత్వ వాదనగా ఉంది. ఏడాది పొడవునా సాగు (జరీబు) సౌలభ్యత ఉన్న తమ భూము లను భూసమీకరణ కింద రాజధానికివ్వడానికి ఇక్కడి దళితులు అభ్యంతరం పెట్టడంలేదు. వారి అభ్యంతరమల్లా ప్రభుత్వం ఇవ్వజూపుతున్న నష్టపరిహారం విషయంలో వివక్ష చోటు చేసుకుందనే. జరీబు భూమికి చెల్లిస్తున్న తరహాలోనే నష్టపరిహార ప్యాకేజీ చెల్లించాలన్న ఈ దళితుల మాటలను రాష్ట్ర ప్రభుత్వం ఆలకించడం లేదు. న్యాయం కోసం ఇక్కడి దళిత రైతాంగం జాతీయ షెడ్యూల్డుకులాల కమిషనును ఆశ్రయించింది. అన్ని విషయాలనూ పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషను తమను ఆశ్రయించిన దళిత రైతలకు వారి భూములకు జరీబు భూముల తరహాలోనే నష్టపరిహార ప్యాకేజీని చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించ లేదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లభించక పోవడంతో న్యాయ కోసం పోరుబాట పట్టాలని రైతులు నిర్ణయం తీసుకున్నారు. వరుస నిరసనలు తెలియజేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలని తీర్మానించుకున్నారు. రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రకటించిన భూసమీకరణ (ఎల్‌పీఎస్)కు తాము వ్యతిరేకం కాదని రైతులు చెబుతున్నారు. తమ భూముల మీద లంక, అసైన్డ్ భూములనే ముద్ర వేసి జరీబు భూములకు చెల్లించే నష్టపరిహారాన్ని వర్తింపజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంలేదని ఆరోపిస్తున్నారు. ఇందుకు ఆవరోధంగా నిలుస్తున్న జీఓ: 41ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ జీఓను అడ్డుపెట్టుకునే తమ డియాండ్‌కు అనుగుణంగా నష్టపహారం చెల్లించకుండా ప్రభుత్వం నాన్చుడు ధోరణిని ప్రదర్శిస్తోందని రైతులు చెబుతున్నారు. తమకు న్యాయం జరిగే వరకు వివిధ దశల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

## సెల్ఫీలకు 'గెలాక్సీ సీ7 ప్రొ'



**ఢిల్లీ :** ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శామ్‌సంగ్ గెలాక్సీ సీ7 ప్రొ స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ స్మార్ట్‌ఫోన్ దర రూ.27,990గా కంపెని ప్రకటించింది. ఏప్రిల్ 11 నుంచి అమెజాన్ ఇండియా ద్వారా వినియోగదారులకు ఇది అందుబాటులోకి రానుంది. గోల్డ్, నేవీ బ్లూ కలర్ వేరియంట్లలో ఈ స్మార్ట్‌ఫోన్ లభ్యం కానుంది.

ఫీచర్లు....

- 5.7 అంగుళాల తాకే తెర
- ఆండ్రాయిడ్ 6.0 మార్ష్‌మాలో
- 2.2 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ ప్రొసెసర్
- 4జీబీ ర్యామ్
- 16 మోగాపిక్సల్ ముందు వెనుక కెమెరా
- 64జీబీ అంతర్గత మెమురీ
- 3300 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం

## జెట్ స్పీడు కారు



**ఢిల్లీ :** లంబోర్గిని హరికేన్ శ్రేణిలో కొత్త సూపర్ స్పోర్ట్స్ కారును తీసుకొచ్చింది. 'హరికేన్ పెర్‌ఫార్మాంట్' పేరిట విడుదల చేసిన ఈ కారు ప్రారంభ ధరను రూ.3.97 కోట్లుగా నిర్ణయించినట్లు సంస్థ వెల్లడించింది. 5.20 లీటర్ల వీ 10 పెట్రోలు ఇంజిన్ కలిగిన ఈ కారు 2.90 సెకన్లలో గంటకు 0–100 కిలోమిటర్ల వేగాన్ని అందుకుంటుంది. గంటకు గరిష్ఠంగా 325 కిలోమిటర్ల వేగంతో దూసుకుపోతుంది. భారత్‌కు కేటాయించిన వాహనాలు ఇప్పటికే అమ్ముడుపోయినట్లు లంబోర్గిని ఇండియా అధిపతి శరద్ అగర్వాల్ వెల్లడించారు. మరికొన్ని వాహనాలను కేటాయించాల్సిందిగా మాతృసంస్థను కోరుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**రా.వా ప్రతినిధి-రాయపూడి :** రాజధాని గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్సీ కాలని నుంచి ఆర్సీఎం చర్చి వరకు బారీగా నిర్వహించినారు. శిలువ మార్గం ప్రదర్శనలు జరిగాయి. పాపాల నుంచి విముక్తులను చేసేందుకు దైవకుమారుడు ఈ లోకానికి వచ్చి ఏసుప్రభువు శిలువలో తన రక్తాన్ని చిందించి. మృతి చెందిన విషయాన్ని కళ్లకు కట్టినట్లు భక్తులు ప్రదర్శనలు చేశారు. కార్యక్రమం నిర్వహించనున్నట్లుఫాదర్ తెలిపారు.కార్యక్రమంలో ఫాదర్ ఫ్రానీస్స్ పసల ఫాదర్ సౌరి, సిస్టర్స్‌లు ఉపదేశి ప్రసాదరావు సంఘపెద్దలుఎన్,ఆదాముకె.శ్రీనుసిఎచ్.కోటేశ్వరా వుకె.బాజి సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.



రాయపూడి సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నా కార్మికులు

## సినిమా కంటే టివి రంగంలో రిస్క్ తక్కువ



**రా.వా.ప్రతినిధి,కోనసీమ-జివిఎన్.రావ్ :** సినిమా రంగం కంటే టివి రంగంలో రిస్క్ తక్కువ అని, టివి సీరియల్స్ రెండు, మూడు ఎపిసోడ్స్ బాగోకపోతే ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా ఎపిసోడ్స్ తీసే అవకాశం ఉంటుందని ప్రముఖ టివి సీరియల్స్ నిర్మాత, సినీ నటుడు కొలిశెట్టి వెంకటశ్రీరామ్ అన్నారు. అమలాపురం రూరల్ మండలం నల్లమిల్ల గ్రామానికి చెందిన శ్రీరామ్ బిఎస్సి, బిఈడి చేశారు. బుల్లితెర నటుడిగా జీవితాన్నిప్రారంభించిన ఈయన తెలుగు చిత్రరంగంలో పలు విభిన్న పాత్రలు పోషించి మంచి గుర్తింపు పొందారు. అలాగే ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా టివి సీరియల్స్ నిర్మాతగా మారి ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సాధించారు. బొమ్మరిల్లు సినిమాలో, అలాగే సంక్రాంతికి విడుదలై విజయవంతం అయిన చిత్రం శతమానంభవతిలో ఆయన చేసిన పాత్రలకు మంచి పేరు వచ్చిందన్నారు. 2001లో విధి సీరియల్లో నటుడిగా తన జీవితాన్ని ప్రారంభించి ఇప్పటివరకూ 40 సీరియల్స్‌లో నటించినట్లు స్వగ్రామానికి విచ్చేసిన ఆయన విలేఖరులతో తెలిపారు. అలాగే రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన ఉమ్మడి కుటుంబం, కె.బాలచందర్ దర్శకత్వం వహించిన వదిన సీరియల్స్‌లో ఆయనకు మంచి పేరు తీసుకువచ్చాయని శ్రీరామ్ తెలిపారు.

## దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రిగా పరిటాల సునీత

**నియామకంపై కాపుయువసే,కాపునాడు హర్షం**

**రా.వా.ప్రతినిధి,అమలాపురం -ఏ.తేజ :** దివ్యాంగుల మహాసంఘటన్ సమావేశం స్థానిక ఎర్రవంతెన వద్ద దివ్యాంగుల మహాసంఘటన్ అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేష్ అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో దివ్యాంగుల సంక్షేమ శాఖామంత్రిగా పరిటాల సునీతను నియమించడం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, ఉపముఖ్యమంత్రి మరియు హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్పలు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, దివ్యాంగులకు బ్యాంకులతో సంబంధం లేకుండా జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా లోన్లు ఇవ్వాలన్నారు. దివ్యాంగులను వివాహం చేసుకున్న వారికి రూ.లక్ష ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దివ్యాంగుల మహాసంఘటన్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డిపట్ల శ్రీనివాస్, మాజీ కార్యవర్గ సభ్యులు చిక్కాల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమలో వాడవాలా శ్రీరామనవమి వేడుకలు



**రా.వా. ప్రతినిధి,అమలాపురం-ఏ.తేజ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కోనసీమలో పలు పట్టణాల్లోను, మండలాల్లోను గ్రామాల్లోను శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అమలాపురం పట్టణం రవణంవీధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హనుమత్సలక్ష్మణ సమేత చతుర్భుజ సీతారామస్వామివారి ఆలయం మరియు శ్రీమహిషాసుర మర్ధని అమ్మవారి ఆలయం వద్ద శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీరాములవారి ప్రత్యేక పూజల అనంతరం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపారు. కళ్యాణ ఉత్సవాలకు రవణం వెంకటేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రవణం మల్లయ్యవీధిలో సీతారాముల ఆలయం వద్ద లింగోలు మహేష్ దంపతులు, గండువీధి శేషశయన మందిరంవద్ద మామిడిపల్లి సత్తిబాబు దంపతులు కళ్యాణ ఉత్సవాలను నిర్వహించారు. పట్టణ పరిధిలో మహిపాలవీధి, నల్లావీధి రామాలయం, ఒంటెద్దు వీధి రామాయాల వద్ద సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఆత్రేయపురంలో మండలంలోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్రేపుయరంలో డిసిసిబి డైరక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు దంపతులు, అంకంపల్లిలో కరుటూరి నరసింహారావు దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ ఉత్సవాలు జరిగాయి. రావులపాలెం ముసలి రామాయలంవద్ద సీతారామచంద్రస్వామి కళ్యాణం అత్యంత ఘనంగా జరిగింది. ముమ్మిడివరంలో శ్రీరామనవమి ఉత్సవాలు పురస్కరించుకుని నగర పంచాయితీ పరిధిలో లంకతల్లెమ్మ గుడి వద్దనున్న శ్రీరామాలయంలో అత్యంత ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. భక్తులకు చలిమిడి, పానకాలు, వడపప్పులను నైవేద్యంగా సమర్పించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు స్వామివారి తలంబ్రాలు, తీర్ధప్రసాదాలు అందజేశారు. ఐ.పోలవరంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల అన్నసమారాధనలు జరిగాయి.

## రోడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ఇళ్ళు



**రా.వా. ప్రతినిధి,మచిలీపట్నం,వి.నాగేశ్వరరావు:** రాష్ట్ర న్యాయ యువజన సంక్షేమం, క్రీడల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర శనివారం బందరు మండలం హుస్సేన్ పాలెలంలో జరిగిన సమావేశంలో రహదారి విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ఇళ్ళస్థల పట్టాలు అందించి ఇళ్ళు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్ళుగా హుస్సేన్‌పాలెం గ్రామంలో మెయిన్ రోడ్డుకిరువైపులా నివసిస్తున్న వారు ఇళ్ళ స్థలాల కోసం అడుగుతున్నారని, ఇప్పుడు రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పాతున్నందున వీరికి ఇళ్ళ స్థలాలు ఇచ్చిన తరువాతే రోడ్డు విస్తరణ చేపడతామని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని అన్నారు. 38 మందిని అర్హులుగా గుర్తించామని వీరికి బుద్దాలపాలెం రోడ్డులో ఒక ఎకరం 17 సెంట్లు స్థలాన్ని గుర్తించామని, ఒక్కొక్కరికి 2సెంట్లు చొప్పున పట్టాలు ఇస్తామని, లాటరీలో ఇళ్ళ ప్లాటులు కేటాయిస్తామన్నారు. ప్రత్యేక కాలనీగా అభివృద్ధి చేస్తామని ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద గృహాలు నిర్మించి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి నష్ట పరిహారం కూడా అందించుటకు కృషి చేస్తామన్నారు. బందరు ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా రహదారుల విస్తరణలో ఇళ్ళు తొలగించే పరిస్థితి ఏర్పడిందని, ట్రాఫిక్ రద్దీ భాగా పెరిగిందన్నారు. వీరందరికీ కాలనీ ఏర్పాటు చేస్తామని అభివృద్ధి పనుల్లో సహకరించాలన్నారు. అనంతరం మంత్రి బుద్దాలపాలెం రోడ్డులో ఇళ్ళ స్థలాల కోసం గుర్తించిన భూమిని పరిశీలించి ప్లాట్లుగా విభజించి లబ్ధిదారులకు రెండు రోజుల్లో అందించుటకు చ్యలు తీసుకోవాలని వెవెన్యూ అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లంకె నారాయణ ప్రసాద్, గొర్రెపాటి గోపిచంద్, కుంచెనాని, తహసీల్దార్ నారదముని, సర్పంచ్ రత్తయ్య, మాజీ సర్పంచ్ చండిక శంకరబాబు, పాండురంగారావు, సముద్రాలు, తదితరులు పాల్గొన్నారు.

## కాపుయువసేన, కాపునాడు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిమ్మకాయల సురేష్



**రా.వా.ప్రతినిధి,అమలాపురం-ఏ.తేజ :** కాపుయువసేన మరియు కాపునాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిమ్మకాయల సురేష్ నియమితులయ్యారు. జాతీయ కాపునాడు మరియు కాపుయువసేన అధ్యక్షులు తాడివాక రమేష్‌నాయుడుకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఈ పదవి ఇచ్చినందుకు మరింతగా కాపుల సమస్యలపై పోరాడతానని సురేష్ అన్నారు. సురేష్ ప్రధాన కారదర్శిగా నియమితులవ్వడం పట్ల జాతీయ కాపునాడు మరియు కాపుయువసేన ప్రచార కారదర్శి గారపాటి నాగేశ్వరరావు, అమలాపురం నియోజకవర్గ అధ్యక్షులు కొప్పుల భాస్కరరావు, కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మకాయల చిన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ట్రిపుల్ తలాక్‌ను మేమే రద్దు చేస్తాం

**ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా**

**లక్నో :** ట్రిపుల్ తలాక్ పద్ధతిని తొలగించాలంటూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్లు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ అంశంపై ఆల్‌ఇండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు స్పందించింది. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం అవసరంలేదని, ఏడాదిన్నరలోగా తామేట్రిపుల్ తలాక్‌ను రద్దు చేస్తామని లా బోర్డు ఉపాధ్యక్షుడు సయీద్ సాదిఖ్ తెలిపారు. ట్రిపుల్ తలాఖ్ రద్దుకు చాలా తక్కువ మంది మహిళలే మద్దతిస్తున్నారని లా బోర్డు ప్రకటించిన రెండు రోజులకే సాధిఖ్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఏప్రిల్ 9న ముస్లిం పర్సనల్‌లా బోర్డు మహిళా విభాగం చీఫ్ ఆర్గనైజర్ అస్మా జోహ్రా ఆధ్వర్యంలో ముస్లిం మహిళలతో ఓ వర్క్‌షాపు జరిగింది. కార్యక్రమంలో మాట్లాడిన అస్మా.... ట్రిపుల్ తలాఖ్‌కు ,చాలా తక్కువ మంది మద్దతిచ్చారని చెప్పారు. 'షరియా చట్టం, ట్రిపుల్ తలాఖ్‌కు అనుకూలంగా 3.5 కోట్ల మంది ముస్లిం మహిళలు ఉన్నారని, చాలా తక్కువ మంది దీన్ని వ్యతిరేకించారు.' అని చెప్పారు. ఈ నేపథ్యంలో ట్రిపుల్ తలాఖ్‌ను 18 నెలల్లోగా రద్దు చేస్తామని సాధిఖ్ చెప్పడం చర్చనీయాంశంగా మారింది.




**ట్రిపుల్ తలాఖ్ ముస్లిం మహిళల ఆత్మగౌరవానికి చేటు**
**- సుప్రీంకోర్టుకు కేంద్రం వెల్లడి**

**న్యూఢిల్లీ :** ట్రిపుల్ తలాఖ్, నిఖా హలాలా, బహు భార్యత్వం వంటివి ముస్లిం మహిళల ఆత్మగౌరవం, సామాజిక హోదాపై ప్రభావం చూపుతున్నాయని, వారికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను నిరాకరిస్తున్నాయని కేంద్రం మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా దాఖలు చేసిన రాతపూర్వక దరఖాస్తులో ఈ మేరకు పేర్కొంది. పురుషులతో, ఇతర సామాజిక వర్గీయులతో పోల్చుకుంటే ముస్లిం మహిళలు బలహీనులుగా,అసమానులుగా ఉన్నారని వెల్లడించింది. ఇలాంటి ఆచరణలో ముస్లిం మహిళలకు ప్రాథమిక హక్కులను అనుభించే స్వేచ్ఛ కరవైందని తెలిపింది. ట్రిపుల్ తలాఖ్,నిఖా హలాలా, బహుభార్యత్వం తదితర అంశాలు ముస్లిల మతపరమైన మనోభావాలకు సంబంధించినవి పేర్కొంటూ ఈ కేసులను మే 11 నుంచి రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుందని మార్చి 30న సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. సమాజంలో సమానహోదా, గౌరవానికి మతం అడ్డుకారాదని పేర్కొంది. అయితే కేంద్రప్రభుత్వం వాదనతో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు విభేదిస్తున్న విషయం విదితమే.

### అయోధ్య, ట్రిపుల్ తలాఖ్‌పై కీలక చర్చలు

**ముస్లిం బోర్డు వెల్లడి**

**లక్నో :** వివాదాస్పద అయోధ్య, ట్రిపుల్ తలాఖ్ అంశాలపై ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) చర్చించనుంది. ఈ నెల 15,16 తేదీల్లో జరిగే ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఈ రెండు అంశాలే ప్రధానంగా చర్చలు జరగనున్నట్లు ఏఐఎంపీ ఎల్‌బీ సభ్యులు మౌలానా ఖాలిద్ రషీద్ ఫరంగీ మహాలీ తెలిపారు. ట్రిపుల్ తలాఖ్‌పై సుప్రీంకోర్టు సూచనలు,కోర్టు బయట పరిష్కారాలు, అయోధ్య వివాదంపై చర్చిస్తామన్నారు. బాబ్రీ మసీదు అంశం చాలా కీలకమైనదని, పరిష్కార మార్గాలు, బోర్డు కార్యాచరణ, సామాజిక మాధ్యమాల్లో కార్యకలాపాలు, మహిళా విభాగం బలోపేతానికి చర్యలపై ప్రధానంగా చర్చించనున్నట్టు మౌలానా వెల్లడించారు.

## సీఆర్‌డీఏ పరిధిలో లేఅవుట్లకు నిబంధనల సడలింపు

**రా.వా.ప్రతినిధి,అమరావతి :** రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) పరిధిలో లేఅవుట్ల నిబంధనలు సడలించాలని మంత్రి వర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయించినట్లు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. సచివాలయం రెండవ బ్లాక్‌లో మంగళవారం మధ్యాహ్నం ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడుతో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు సీఆర్‌డీఏ పరిధి(గతంలో ఉడా) లో 500 మీటర్ల లోపల వరకు అనుమతులు ఇచ్చేవారిని మంత్రి నారాయణ తెలిపారు.

ఇప్పుడు ఇన్నర్‌రింగ్ రోడ్డుకు అవతల 500 మీటర్ల దాటిన లేఅవుట్లకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే ఆ లేఅవుట్లలో



రోడ్లు,డ్రైన్ల వంటి మౌలిక సదుపాయాలకు అయ్యే ఖర్చును వారే భరించవలసి ఉంటుందన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డుకు బయట1,2555 ఎకరాల్లో లేఅవుట్లు సీఆర్డీఏ వద్ద ఉన్నట్లు తెలిపారు. కొత్తగా రూపొందించే నిబంధనలకు లోబడి వాటికి అనుమతులు ఇస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

**'ఉడాలు అన్నిటిలో ఒక రకమైన నిబంధనలు'**

రాష్ట్రంలోని అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (ఉడా)లన్నింటిలో ఒకే విధమైన నిబంధనలు రూపొందించాలని మంత్రి వర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పారు. ఒక్కో పట్టణాభివృద్ధి సంస్థలో ఒక్కో రకమైన నిబంధనలు ఉన్నాయని, వాన్నిటినీ ఒకే విధంగా రూపొందించనున్నట్లు చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా పెరగవలసిన అవసరం ఉందని, పెట్టుబడులు రావాలని, ఉద్యోగ అవకాశాలు పెరగాలని మంత్రి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా పడిపోవడంతో రిజిస్ట్రార్ కార్యాలయాలు ఖాళీగా ఉన్నాయన్నారు.ఈ విషయాలపై ఈ రోజు చర్చించినట్లు మంత్రి యనమల చెప్పారు.

## క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

**రా.వా.ప్రతినిధి,అమలాపురం -ఏ.తేజ :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఇటీవల బండారులంకలో ఓఎన్‌జీసీ సహకారంతో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాల్గొన్న 320 మంది క్రీడాకారులకు అమలాపురం బిఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో జరిగిన కార్యక్రమంలో బ్యాగులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హోంమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన క్రమశిక్షణ, ఆరోగ్యం చురుకుతనం వస్తుందన్నారు. ప్రతి విద్యార్ధి చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యత కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందించే సహకారంతో కోనసీమలోని క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని మంత్రి సూచించారు. కోనసీమలోని వనరులను కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఓఎన్‌జీసీ తీసుకువెళు



తున్నందున ఈ ప్రాంత అభివృద్ధికి తగిన తోడ్పాటును అందించాలని తాను ఓఎన్‌జీసీకి అనేక పర్యాయాలు సూచించడం జరిగిందన్నారు. అలాగే కోనసీమలోని అన్ని పాఠశాలలకు అవసరమైన ఫర్నిచర్‌ను అన్ని వసతులతో ఏర్పాటుచేసే విషయంలో ఓఎన్‌జీసీ సహకారం అందించవలసి ఉందన్నారు.విద్యాపరంగా ప్రతి విద్యార్ధి ప్రతిభ కనపరచవలసి ఉందని, విద్య ద్వారానే ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రి అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా విద్యార్థులకు నైపుణ్యాలను అభివృద్ధిచేసే ప్రభుత్వం ఉపాధి

**హోంమంత్రి**
**నిమ్మకాయల చినరాజప్ప**


అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఇటీవల బండారులంకలో ఓఎన్‌జీసీ సహకారంతో కబడ్డీ పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని, క్రీడకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితేసే వారికి తగిన సహాయ సహకారాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిక్కాలవినాయకరావు,ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, జడ్పిటిసి అధికారి జయవెంకటలక్ష్మి, బిసి కార్పోరేషన్ డైరక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి,ఓఎన్‌జిసి డిప్యూటి జనరల్ మేనేజర్ రవీంద్రబాబు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ వివిఎస్.దివాకర్, ఆర్ఐ రాంబాబు, కౌన్సిలర్లు నల్లా శ్రీదేవిపార్వతి, డి.శాంతికుమార్, మట్టపర్తి శ్రీరామమూర్తి, ఆశెట్టి ఆదిబాబు, మల్లుల పోలయ్య, అధికారి బాబ్జి, మట్టా మహాలక్ష్మిప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల పునరుద్ధరణ పవిత్ర కార్యక్రమం

పవిత్రమైన ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టే విషయంలో తాను ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ విషయంలో ప్రజలు ముందుకువస్తే భగవంతుని ఆశీస్సులతో గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతాయని, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. అల్లవరం మండలం తాడికోనలో రూ.35లక్షల పుష్కర నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీపార్వతీ సమేత సీతారామలింగేశ్వరస్వామి దేవాలయం పున:ప్రతిష్ఠా కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవాలయాలను పునరుద్ధరించడం పవిత్రమైన కార్యక్రమమని తాను దీనికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నానని అన్నారు. ఆలయాలు అభివృద్ధి చేసినందువల్లే తాను ఈస్థాయికి చేరుకోగలిగానని అన్నారు. విలసవిల్లి, నగరం, ముక్తేశ్వరం, తాడికోన దేవాలయాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మరో ఐదు దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, వీటిలో మూడు పెద్దాపురంలో, ఒకటి ఎ.కొత్తపల్లిలోని శివాలయం అని అన్నారు. దేవాలయాలను అభివృద్ధి చేయడమే కాకుండా వాటి నిర్వహణ కూడా ఎంతో అవసరమని మంత్రి అన్నారు. తాడికోన గ్రామానికి అవసరమై అన్ని మౌళిక వసతులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరుగుతుందని, గ్రామస్తులు ఆయనకు సహకరించాలని సూచించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ తాడికోన గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఇంతవరకు జరిగిన అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందని అన్నారు. అనంతరం రూ.13లక్షలతో నిర్మించిన తాడికోన పంచాయితీ భవనాన్ని మంత్రి, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లవరం ఎంపిపి చింతా లక్ష్మీగౌరి, ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, జడ్పిటిసి అధికారి జయవెంకటలక్ష్మి, బిసి కార్పోరేషన్ డైరక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, రైతు నాయకులు మట్టా మహాలక్ష్మిప్రభాకర్, ఆర్డీవో జి.గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజియం కానున్న యుద్ధ విమానం

**స్వాగతించిన చంద్రబాబు, అశోక గజపతిరాజు**



**విశాఖపట్నం :** సుమారు 29 సంవత్సరాలు భారత వైమానిక దళంలో విశేష సేవలందించిన టీయూ- 142 ఎం త్వరలో మ్యూజియంగామారనుంది. శత్రుజలాంతర్గాములవిచ్ఛేదకసత్తాసంతరించుకున్నవాయుసేవ విహంగంగా 1988-2017 మధ్య కాలంలోజాతిగర్వించదగినసవలందించింది. గగనతలంనుంచిసముద్రగర్భంలోనిశత్రుజలాంత్గాములపైకిదాడిచేయగలసామర్థ్యందీని సొంతం. చివరి సారిగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం చేరింది. మూడు చేతక్ హెలికాప్టర్లు,రెండు కమోల్వ్ హెలికాప్టర్లు, రెండు డోర్నియర్లు, ఒక పీ-81 యుద్ధ విమానం గగనతలంలో టీయూ -142 ఎం యుద్ధవిమానాన్ని అత్యంత సాదరంగా తోడ్కొని వచ్చాయి. శనివారం ఉదయం స్థానికంగా ఉన్న ఐఎన్ఎస్‌డేగా మీద ఈయుద్ధవిమానం దిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర పౌర విమానయాన మంత్రి పీ ఆశోక్ గజపతిరాజు, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ ఈస్టర్న్ నావల్ కమాండ్ వైస్ అడ్మిరల్ హెచ్‌సీఎస్ బిస్త్ తదితరులు ఈ యుద్ధ విమానానికి స్వాగతం పలికారు. విమాన సిబ్బందితో మాటామంతీ జరిపారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ యుద్ధవిమానాన్ని మ్యూజియంగా ఆదునీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి రక్షణ మంత్రిత్వశాఖ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తొలుత విమానాన్ని ఏ భాగానికి అభాగంగా విడగొడతారు. అలా విడగొట్టిన విడి భాగాలను రహదారి మార్గంలో బీచ్ రోడ్డుకు తరలిస్తారు. వాటినక్కడతిరిగిపూర్వ తరహాలో విమానంలాఅమరుస్తారు. ఐఎన్ఎస్ కర్సూరా జలాంతర్గామి మ్యూజియం సమీపంలో బీచ్ రోడ్డులోవిమానాన్నిమ్యూజియంలామార్పులు చేసేందుకుగాను భారత నౌకాదళం, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ఒక సంయుక్త టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగినట్లు చంద్రబాబునాయుడు తెలిపారు. జాతికి భారత నౌకా దళం అందిస్తున్న సేవలపై పౌరులకు అవగాహన కల్పిస్తుందన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి చినరాజప్ప

**రా.వా.ప్రతినిధి,కోనసీమ -జివిఎన్.రావ్ :** ప్రజాసంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలుచేయాలన్నా, గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌళిక వసతులు కల్పించాలన్నా ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే అది సాధ్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఉప్పలగుప్తం మండలంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలసి రూ.9 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ముందుగా ఉప్పలగుప్తం మండలం పేరాయి చెరువులో రూ.4కోట్ల 50లక్షలతో అయితాబత్తుల వారిపేట రోడ్డు నుండి పేరాయి చెరువు, ఆదిలక్ష్మీపురం మీదుగా తాతాచెరువు సైక్లోన్ షెల్టర్ వరకు వంతెనతో నిర్మించే బీటీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో మారుమూల గ్రామల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలోనే సాధ్యపడిందని, ప్రజా సమస్యల పట్ల సత్వరం స్పందించి పరిష్కరించే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని అన్నారు. తెలుగుదేశం



ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తరువాత ఉప్పలగుప్తం మండలంలో కోట్లాది రూపాయిల అభివృద్ధి జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సంవత్సరానికి రూ.6వేల కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. గడచిన రెండున్నర సంవత్సరాల్లో మండలంలో రూ.20కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఉప్పలగుప్తం మెయిన్‌లో రూ.2కోట్ల కోర్ నిధులతో నిర్మించే సిరిపల్లి, మునిపల్లి ఆర్అండ్‌బి రహదారికి మంత్రి, ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. అలాగే పెదగాడవిల్లిలో రూ.2కోట్ల 50లక్షలతో పెదగాడవిల్లి నుండి వంతెనతో సహా దొడ్డుగట్టు మీదుగా ఆర్అండ్‌బి రోడ్డు వరకూ నిర్మించే బిటి రోడ్డుకు మంత్రి, ఎమ్మెల్యేలు శంకుస్థాపనచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం మండల జడ్పిటిసి సభ్యులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మండల టిడిపి అధ్యక్షులు నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, నిమ్మకాయల చెల్లయ్యానాయుడు, మండలపరిషత్ అధ్యక్షులు శిరంగు రాజా, నిమ్మకాయల జగ్గయ్యానాయుడు, పేరాయిచెరువు సర్పంచ్ పెయ్యల రమాదేవి, పంచాయితీరాజ్ ఈఈ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరామనవమికి ప్రత్యేకపూజలు :** శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఉప్పలగుప్తం మండలం పెదగాడవిల్లి, విలసవిల్లి భీమనపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన శ్రీసీతారామస్వామి వారి కళ్యాణ ఉత్సవాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావులు పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెదగాడవిల్లి సీతారామా ఆలయంలో జరిగిన కళ్యాణం సందర్భంగా మంత్రి సతీసమేతంగా హాజరై సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి వెంట జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నిమ్మకాయల జగ్గయ్యానాయుడు, నిమ్మకాయల చెల్లయ్యానాయుడు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఆదివారం బంకులు బంద్



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకులను ప్రతి ఆదివారం మూసేస్తామని బంకుల యజమానులు మరోసారి హెచ్చరించారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే ప్రతి ఆదివారం బంకులు మూసేయడంతో పాటు రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే బంకులు తెరుస్తామని భారత పెట్రోలియం డీలర్స్ కన్సార్టియం జనరల్ సెక్రటరీ మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వం బంకులకు ఇచ్చే కమిషన్ పెంచకపోతే నిర్వహణ భారం తగ్గించుకోవడానికి మే 14 నుంచి ప్రతి ఆదివారం మూసేస్తామని, మే 15వ తేదీ నుంచి ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నడుపుతామని తెలిపారు. అలాగే మే 10వ తేదీని 'నో పర్చేస్ డే' గా పాటిస్తామని చెప్పారు. భారత పెట్రోలియం డీలర్స్ కన్సార్టియంలో దేశవ్యాప్తంగా 50 వేల పెట్రోల్ బంకు డీలర్స్ ఉంటారు. అపూర్వ చంద్ర కమిటీ సిఫార్సుల ప్రకారం బంకు డీలర్లఉ కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఆయిల్ కంపెనీలు ఈవిషయంపై దృష్టి పెట్టాలన్నారు. కమిటీ సిఫార్సుల ప్రకారం కిలోలీటర్ పెట్రోల్‌కు రూ.3,333,డీటిల్‌కు రూ. 2,126 డీలర్ మార్జిన్ రావాలని ... ప్రస్తుతం పెట్రోల్‌కు రూ. 2.570, డీజిల్‌కు రూ. 1,620 మాత్రమే వస్తోందని వెల్లడించారు. కొంతకాలంగా డీలర్ మార్జిన్ విషయంలో ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే.


## విశాఖ రైల్వేజోన్‌పై హైకోర్టులో పిటిషన్

- రైల్వే రాష్ట్ర సర్కార్‌కు నోటీసులు
- వేసవి సెలవుల తరువాత విచారణ



**రా.వా. ప్రతినిధి ,(హైదరాబాద్) :** విశాఖ కేంద్రంగా రాష్ట్రంలో ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటుకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం.. చేపడతామని తెలిపింది. రాష్ట్ర విభజన జరిగి రెండున్నరేళ్లు గడిచినా ... ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదంటూ మాజీమంత్రి కొణతాల రామకృష్ణ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. రాష్ట్రంలో రైల్వేజోన్‌కు విశాఖ అన్ని విధాలుగా అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. కొణతాల రామకృష్ణ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించిన హైకోర్టు ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

## 'శాంతి దూత' మలాలా ...



**ఐరాస :** నోబెల్ గ్రహీత మలాలా యూసుఫ్ జాయ్‌కు అత్యున్నత గౌరవం లభించింది. మలాలాకు 'అతిపిన్నవయస్సుగల శాంతి దూత'గా కితాబిచ్చారు.. ఐరాస సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ మహిళలపై పురుషులు ఆంక్షలు విధించరాదని, వారు స్వేచ్ఛగా జీవించేందుకు సహకరించాలని అన్నారు. 'మహిళల జీవితాల్లో పురుషులు ... ముఖ్యంగా చంద్రులు, సోదరుల పాత్ర కీలకం, తమ గళాన్ని వినిపించగల నాలాంటి బాలికలు ఎందరో స్వాట్ వ్యాలీలో ఉన్నప్పటికీ వారి వారి తండ్రుల అనుమతి లేకపోవడంతో అనుకున్నది చేయలేకపోయారు. వారి సోదరులు సైతం అడ్డుకున్నారు' అని 19 ఏళ్ల మలాలా తెలిపారు. 'నా విషయం వేరు. నాకెప్పుడు నా తండ్రి,కుటుంబం అండదండలు లభించాయి. నా తండ్రి నాపై ఏ రోజు ఆంక్షలు విధించలేదు' అని ఆమె చెప్పారు. తన తండ్రి సహకారంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానన్నారు.'నీవు మట్లాడగలవు.. మాట్లాడు అంటూ నా తండ్రి, కుటుంబసభ్యులు ప్రోత్సహించారు. మనకు కావాల్సింది. అదేకదా. తండ్రులు, సోదరులు, కుటుంబంలోని ఇతర పురుషులు ఆడవారికి తమ ఇష్టానుసారం జీవించగల స్వేచ్ఛను కల్పించాలి' అని మలాలా అన్నారు. 'మలాలా కోసం ఏం చేశానన్నది కాదు ఏం చేయలేదో అడగండి... నేను ఆమె రెక్కలను కత్తిరించలేదు' అంటూ అడిగిన వారికి తన తండ్రి బదులిస్తుంటారన్నారు. మహిళలు ముందుకు సాగేందుకు, ఆశయాలను సాధించుకునేందుకు కుటుంబంలోని పురుషులంతా సహకరించాలని మలాలా కోరారు. 2012లో తాలిబాన్ల తూటాలను ఎదుర్కొన్న మలాలా యూసుఫ్‌జాయ్‌కు 'అతిపిన్నవయస్సుగల ఐరాస శాంతిదూత' గా గుర్తింపునిచ్చారు. దీంతో ఆమె ఆస్కార్ గ్రహీత నటుడు లియనార్డో డీ కాప్రిక్రో (వాతావరణ మార్పు), నటుడు చార్లీజ్ థెరాన్ (హెచ్ఐవీ నివారణ, మహిళలపై దురాగతాలను అరికట్టడం), నటులు మైఖెల్ డౌగ్లస్ (నిరాయుధీకరణ) వంటి దూతల జాబితాలోకి చేరిపోయారు. ఈ ఏడాది జనవరిలో బాధ్యతలు స్వీకరించిన గుటెరస్ చేతులు మీదుగా జరిగిప తొలి సన్మానం ఇది. ' ఈ రోజు నాకు ప్రత్యేకమైనది. చాలా భావోద్వేకమైన రోజు. మీతో పాటు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే చాలా ముఖ్యమైన అంశాల్లో అతి కష్టమైన 'బాలిక విద్య' ప్రపంచవ్యాప్తంగా అతి కీలకమైన అంశం.ఇందుకోసం మీరు చేస్తున్న కృషి అభినందనీయం' అంటూ మలాలాను ఉద్దేశించి గుటెరస్ అన్నారు.

## విద్య నమ్మేస్తున్న ఘనులు అరెస్ట్

### ఏయూ ప్రశ్నాపత్రం లీక్‌లో ఏడుగురు నిందితులు



**విశాఖపట్నం క్రైం :** విద్య సమాజాన్ని విజ్ఞాన సమాజంగా మారుస్తుంది. కాని అదే విద్యను అమ్మేసుకుంటే, కాదు కాదు బ్లాక్‌లో అమ్మేసుకుంటున్నారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులను తప్పుడుమార్గంలో నడిపించి వారు కూడా తప్పుడు దారిలో వెళ్లి చివరకు కటకటాలపాలయ్యారు. ఆంధ్రయూనివర్శిటీ బీఎస్సీ మూడవ సంవత్సరం లెక్కల ప్రశ్నాపత్రం లీకేజీని పోలీసులు చేదించారు. ఈ కేసులో ఏడుగురు నిందితులన పోలీసులు గుర్తించారు. దీనికి సంబంధించి విశాఖ పోలీస్ కమిషనరేట్‌లోని సమావేశం మందిరంలో మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టి వివరిలను వెల్లడించారు. చోడవరం ప్రాంతంలో విద్యార్థి డిగ్రీ కాలేజీ నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ కురచ సురేష్ (43), అదే కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్గఆ పనిచేస్తున్న కురచ సంతోష్ అలీయాస్ నాయుడు (27) అదే కాలేజీలో డిగ్రీ బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న ఏ3, పసిల.గునాజీ (20), ఏ4,బోడి దేముడు నాయుడు (20), ఏ5,పూతి త్రినాద్ (21), ఏ6, విజయ (20), ఆ కాలేజీలో లెక్కల మాస్టారుగా విధులు నిర్వహిస్తున్న ఏ7, మురళీ,లు ప్రశ్న పత్రం లీక్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. మార్చి 16వ తేదీన బీఎస్సీ మూడవసంవత్సరం లెక్కల పరీక్ష జరగవలసి ఉంది. అయితే పదిరోజుల ముందే ఏయూ నుండి సదరు కాలేజీలకు అదికారిక సీల్‌తో వెళతాయి. అయితే లీకేజీకి పాల్పడిన కాలేజీ లెక్కల మాస్టారు కొన్ని రోజులుగా సెలవుపై వెళ్లడంతో విద్యార్థులకు దాదాపు మూడు నెలల నుండి క్లాసులు కొనసాగలేదు. దీంతో ఫెయిలవుతారనే ఉద్దేశంతో ప్రిన్సిపాల్ సురేస్, కంప్యూటర్ ఆపరేటర్ సంతోష్‌ల వద్దకు ఏ3, ఏ4, ఏ5, ఏ6 లు విద్యార్థులను జాయిన్ చేయ్యడానికి తీసుకువచ్చేవారు. అయితే వీరు ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు వెనకబడి వున్న విషయాన్ని గుర్లుచేసి, తమకు కూడా ఉపయోగపడతాయని లెక్కల ప్రశ్న పేపరును సరిగ్గా పరీక్షకు ముందురోజు అంటే మార్చి 15న సీల్ తెరిచి ఒక పేపర్‌ను తీసిన ఏ3 నిందితుడు గునాజీ ప్రశ్నపత్రం జెరాక్స్ తీసి అనంతరం వాట్సాప్‌ల ద్వారా విద్యార్థులందరికి పంపించారు. అలా జిల్లా వ్యాప్తంగా సోషల్‌మీడియా ద్వారా ఒక్క రోజులో చక్కర్లు కొట్టి, మీడియాకు చేరుకుంది. ఇదే విషయాన్ని ఏయూరిజిస్ట్రార్ వద్ద ప్రస్తావించగా, లీకయిన పేపర్‌ను, పరీక్షను సరిగ్గా రెండు గంటల ముందు రద్దు చేశారు. మార్చి 22వ తేదిన రిజిస్ట్రార్ మూడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాట్సాప్‌ల ద్వారా ఎలా వ్యాప్తి చెందిందో తిరిగి వ్యతిరేక పద్ధతిలో ప్రత్యేక టీం ఏడుగుర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే నలుగురు విద్యార్థులు కావడంతో వారిని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టలేదు.

# ఉపాధికి బీజేపీ ఎగనామం ..!



**స్పెషల్‌కరస్పాండెంట్ రాజధాని వార్తలు :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నడకలో ఒక్క మారుగా మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల ఐదు రాష్ట్ర అసెంబ్లీ – ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ , పంజాబ్ –ల ఉన్నికల ఫలితలు వెలువడిన తరువాత ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పంజాబ్ మినహా మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో బీజేపీనే ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలిగింది. ఉత్తరప్రదేశ్‌లో లభించిన అనూహ్య

> నిరోధించడంలో న్యాయవ్యవస్థ విఫలం
>
> రగులుతున్న సామాన్య జనం

విజయంతో బీజేపీ అసలు రంగును బయట పెడుతోంది. వ్యవస్థలను కాషాయీకరణ దిశగా మార్చేందుకు ఎంతటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యకూ వెనుకాడటం లేదు. ఈచర్యలకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో న్యాయవ్యవస్థ సహకరిస్తోందనే అభిప్రాయం సామాన్య జనంలో ఊపిరి తీసుకుంటోంది. వెరసి ప్రజాస్వామ్య హక్కులు, విలువలూ పణంగా పెట్టి మరీ తన కాషాయీకరణ అజండాను అమలు జరిపేందుకు బీజేపీ ప్రభుత్వాలు అత్యుత్సాహం చూపుతున్నాయి.

ఇందులో భాగమే ఇటీవల ఉత్తరప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం ఆకస్మికంగా ప్రకటించిన వధ్యశాలల నిషేధం వాస్తవానికి ఎన్నికలకు ముందు బీజేపీ తన మానిఫెస్టోలో చేసిన వాగ్దానం ప్రకారం అక్రమ వధ్యశాలలు లేదా కబేళాలను నిషేధిస్తానని. అయితే అధికారం చేతికొచ్చిన తరువాత వ్యవహరిస్తున్న తీరు అందుకు భిన్నంగా వధ్యశాలలన్నిటినీ మూసేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల అమలుకు అధికార, న్యాయవ్యవస్థలు తోడుగా నిలిచాయి. ఉత్తరప్రదేశ్ సహా బీజేపీ పాలిత రాఊ ప్రభుత్వాలన్నీ మాంసాహార నిషేధానికి అత్యుత్సాహం చూపుతున్నాయి. పూర్తి శాకాహార సమాజాన్ని పాటించాలనే నిర్బంధం సృష్టిస్తున్న విషమ సమస్యలను బీజేపీ పాలకులు పూర్తిగా విస్మరిస్తున్నట్లుగా కనిపిస్తోంది. జనంలో వినియోగం బాగా ఎక్కువగా ఉన్న రెండు – మాంసం, మద్యం – అంశాలపై నిషేధం విధించడం ద్వారా స్వీయ శాకాహార ప్రియత్వాన్ని నిర్బంధంగా అమలు జరుపగలిగామనే తాత్కాలిర సంతృప్తి మినహా ఇతర కోణాల్లో వాటి వల్ల సంభవించే ఉపాధి నష్టం తదితర సమస్యలను బీజేపీ పాలకులు పట్టించుకున్నట్లుగా లేదు. ప్రజా భాగస్వామ్యం ఎక్కువగా ఉండే ఏ అంశం పైనైనా నిషేధం విధించే ముందు రెండు విషయాల్లో జాగరూకత అవసరం. వ్యక్తిత్వ స్వేచ్ఛా ప్రియత్వం పెరుగుతున్న సమాజంలో వ్యక్తి ప్రైవేటు జీవితంలోకి దాడి జరిపే రూపంలో ఆ నిషేధం ఉండకూడదు. రెండవది, ప్రజాస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే విధానాల కోసంఅధికారాలనుఉపయోగించరాదు. వధ్యశాలలపైనా,మద్యందుకాణాలపైనా బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే నిషేధ ధోరణి భారీగా ఉపాధి ఉసురుతీస్తున్నాయి. యాంత్రీకరణ కారణంగా ఉత్పన్నమవుతున్న ఉపాధి రహిత అభివృద్ధిని సాకుగా చూపి మొత్తంగా ఆర్థికరంగాన్నే విస్మరించరాదు. నీతిఅయోగ్ సీఈఓ అమితాబ్ కంత్ మాటల్లో చెప్పాలంటే జాతీయ రహదారుల పక్కన మద్యం దుకాణాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల అసంఖ్యాక ఉపాధి వనరులున్న పర్యాటక రంగా (టూరిజం)న్ని దారుణంగా దెబ్బతీస్తుంది. అదే విధంగా భారీగా ఉపాధి అవకాశాలుండే ఆతిథ్య (హోటలు) పరిశ్రమలో కనీసంగా 10 లక్షల ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పగింది. వివిధ రాష్ట్రాల గుండా సాగే జాతీయరహదారి చెంతనే ఉండే ఐదు నక్షత్రాల హోటళ్లలో మద్యం సరఫరా చేయలేమనడం ఎలాంటి తర్కానికి నిలుస్తుందని బీజేపీ ఎంపీ కిరణ్ ఖేర్ ప్రశ్నించారు.

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం అమలు జరిపే నిర్బంధ వధ్యశాలల నిషేధం ప్రధానంగా మూడు రంగాలను దెబ్బతీస్తోంది. మాంసం ప్యాకేజింగు , పశుసంపద, తోలు పరిశ్రమల్లో లక్షల్లో ఉపాధి అవకాశాలను లక్షల మంది జీవనోపాధిని బీజేపీ పాలకుల శాకాహార ప్రియత్వం నంజుకుతింటోంది. ఝార్ఖండ్ తరువాత అతి పెద్ద నిరుద్యోగిత రాష్ట్రం ఏదంటే ఉత్తరప్రదేశ్ అనే సమాధానం వెన్వెంటనే వస్తోంది. జాతీయ నిరుద్యోగిత రేటు వెయ్యికి 37గా ఉండగా ఉత్తరప్రదేశ్‌లో అది 58గా ఉంది. తాజాగా బీజేపీ అనుసరించే ఉపాధి హంతక విధానాలు ఈ రేటు మరింతగా పెంచవచ్చు. రూ.22 వేల కోట్ల మాంస వ్యాపారం , రూ.50 వేల కోట్ల తోలు వ్యాపారాల పరిస్థితి ఇపుడు సుడిగుండంలో చిక్కుకున్నట్లుయింది. నిర్బంధ మూసివేతపై మాంసం వ్యాపారులు దాఖలు చేసిన అభ్యర్థనను అలహాబాద్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. అయితే, విచారణ ఉత్తర్వులు వెలువడే లోపు వాటిల్లే నష్టాలకు బీజేపీ పాలకులు బాధ్యత వహిస్తారా అనేది సందేహమే. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ అడుగుజాడల్లోనే గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ శాకాహార రాష్ట్రంగా మారుస్తానంటూ శపథాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో , ఒక పర్యాటక దేశంగాకానీ ఉపాధి – పారిశ్రామిక దేశంగా కానీ అంతర్జాతీయ సమాజంలో భారత్ మనుగడ ప్రశ్నర్థకమవుతోంది. ఒక వంక విదేశీ పెట్టుబడుల కోసం నానా అగచాట్లూ పడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈవిషయాలపై తగు రీతిలో స్పందించడం లేదు. వినా, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకే వత్తాసుగా వ్యవహరిస్తోందనే విమర్శలు ఎక్కువైనాయి... ఈ పరిస్థితుల్లో దేశీయ పర్యాటక రంగమూ దారుణంగా దెబ్బతినడం ఖాయమని సంబందిత వర్గాల అభిప్రాయంగా ఉంది. విదేశీ పర్యాటకుల విముఖత ప్రత్యక్షంగా టూరిజం ఆదాయానికి గండికొడుతుందని భావిస్తున్నారు.

## ఇకపై సమావేశాలన్నీ రాజధానిలోనే.

**రా.వా.ప్రతినిధి ; (అమరావతి) :** ప్రభుత్వ సమావేశాలన్నీ నవ్యాంధ్ర రాజధాని అమరావతి (వెలగపూడి)లోనే నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సీనియర్ అధికారులు, కొందరు సలహాదారులు అధికారులను హైదరాబాద్ సమావేశాలకు రావాలని ఆదేశాలుఇస్తున్నారని, దీనివల్లసచివాలయంలో రోజువారీ నిర్వహించే ముఖ్యమైన పనులకు ఆటంకం కలుగుతోందని, ఇకనుండి హైదరాబాద్‌లో కాకుండా సచివాలయంలోని సమావేశ మందిరాల్లోనే సమావేశాలు నిర్వహించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ప్రతి బ్లాక్‌లో కాన్ఫరెన్స్ హాల్, వైఫై, వీడియో కాన్ఫరెన్స్ , విజిటర్స్ లాంజ్ ఏర్పాట్లు ఉన్నాయని, సీనియర్ అధికారులకు, సలహాదారులకు, కన్సల్టెంట్లకు కూడా సదుపాయాలు కల్పించామని పేర్కొంటూ తప్పనిసరి పరిస్థితులలో రాష్ట్రం వెలుపల సమావేశాలు నిర్వహించాలంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి పొందాలని, ఈ ఆదేశాలను ప్రభుత్వ కార్యదర్శులు కచ్చితంగా పాటించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**బయెమెట్రిక్ హాజరు తప్పనిసరి**

సచివాలయంలో పనిచేసే అధికారులు ఉద్యోగులందరూ విధిగా బయోమెట్రిక్

**ఉత్తర్వులు జారీ**

విధానాన్ని పాటించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయ ఉద్యోగులకు వారంలో ఐదు రోజులు పనిచేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఉద్యోగులు ఉదయం 10 నుండి సాయంత్రం 5.30 వరకు పనిచేయాల్సి ఉందని గతంలోనే ప్రభుత్వం పేర్కొంది. అయితే గత నెల 15 నుంచి సచివాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశ పెట్టారు. ఉద్యోగులు 10గంటల కల్లా తమసీట్లలో ఉండాలని, బయటకు వెళ్లినా , లోపలికి వచ్చినా బయోమెట్రిక్ డివైజ్‌లో హాజరు నమోదు కావాలి. కానీ కొందరు అధికారులు, ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కావటం లేదని, సమయపాలన పాటించక సమావేశాలకు, సమీక్షలకు అందుబాటులో ఉండటం లేదని ప్రభుత్వ దృష్టికి రావడంతో బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేస్తూ డిప్యూటీ కార్యదర్శులు హాజరు వివారాలు నమోదు చేసి కార్యదర్శులకు వారు ఆ వివరాలను పొందుపరచి నెలవారీ నివేదికలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ముఖ్యమంత్రికి పంపాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం ఆదేశించింది.

## జీఎస్‌టీ బిల్లులకు రాష్ట్రపతి ఓకే

**న్యూఢిల్లీ :** వస్తు, సేవా పన్నులకు సంబంధించి నాలుగు జీఎస్‌టీ బిల్లులను రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదించారు. కేంద్ర జీఎస్‌టీ చట్టం 2017, సమగ్ర జీఎస్‌టీ చట్టం 2017, జీఎస్‌టీ (రాష్ట్రాలకు పరిహారం) చట్టం 2017, కేంద్ర పాలిత ప్రాంతాల జీఎస్‌టీ 2017 లను రాష్ట్రపతి ఆమోదించారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ బిల్లులను రాజ్యసభ ఏప్రిల్ ఆరోతేదీన ఆమోదించగా, లోక్‌సభ మార్చి 29వ ఆమోదించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతిపెద్ద పన్నుల సంస్కరణ ఇది. ఒకే మార్కెట్‌ను సృష్టించేందుకు కేంద్ర ఎక్సైజ్, సేవాపన్ను, ఇలువ ఆధారిత పన్ను స్థానంలో ఒకే విధమైన పన్ను నిర్ణయిస్తుంది. కాగా, సమగ్ర జీఎస్‌టీ చట్టం అంతర్రాష్ట్రాల మధ్య పంపిణీ అయ్యే వస్తువులపై కేంద్రం పన్ను నిర్ణయిస్తుంది. అలాగే, జీఎస్‌టీ చట్టం అమలు కారణంగా రాష్ట్రాలె కోల్పోయే ఆదాయంపై కేంద్రం పరిహారరూపంలో సాయం అందించేందుకు జీఎస్‌టీ (పరిహారం) చట్టం 2017ను ఉద్దేశించారు. అంతర్రాష్ట్రాలకు కేంద్ర పాలిత రాష్ట్రాలకు సరఫరా అయ్యే వస్తువులపై కేంద్రం పన్ను నిర్ధారణ చేయడం కోసం కేంద్రపాలిత ప్రాంతాల జీఎస్‌టీ 2017 చట్టాన్ని రూపొందించారు. మే 18 – 19 తేదీల్లో కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అధ్యక్షతన జరిగే జీఎస్‌టీ అమలులోకి వచ్చిన ఏడాది తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని జీఎస్‌టీలోకి చేర్చాలా వద్దా అన్న విషయాన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన జీఎస్‌టీ మండలి నిర్ణయిస్తుందని గతవారం పెట్రోలియం ఉత్పత్తులు, ఆల్కహాల్‌ను తెచ్చే అంశాన్ని కూడా జీఎస్‌టీ మండలి నిర్ణయిస్తుందని జైట్లీ చెప్పారు.

## చెన్నై రహదారిపై మళ్లీ పగుళ్లు



**చెన్నై :** తమిళనాడు రాజధాని చెన్నైలో రోడ్డుపై మరోసారి పగుళ్లు కనిపించాయి రెండ్రోజుల క్రితం ఓ రోడ్డుపై ఉన్నట్టుండి పెద్ద గుంత పడటంతో ఓ బస్సు, కారు గుంతలోకి పడిపోయిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ప్రధాన రహదారిపై పగులు ఏర్పడడంతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ఇటీవల గుంత పడిన రోడ్డుకు సమీపంలోనే అన్నాసాలై వద్ద సుమారు ఆరు మీటర్ల మేర పగుళ్లు ఏర్పడ్డాయి.దీంతో ఆ ప్రాంతంలోకి వాహనాలు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. మెట్రో నిర్మాణ పనులువల్లేరహదారులుకుండిపోతున్నాయని నిపుణులు భావిస్తున్నారు. రోడ్డుపై పడిన పెద్ద గుంతలో బస్సు పడిపోగా ప్రయాణికులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. పెద్ద క్రేన్లు, ట్రక్కుల సహాయంతో గుంతలో పడిన బస్సును, కారును బయటకు తీశారు. భూగర్భంలో మెట్రో నిర్మాణ పనుల వల్లే ఇలా జరుగుతోందని రాష్ట్ర ఆర్థిక మంత్రి డి.జయకుమార్ వెల్లడించారు. సమస్యను త్వరలోనే పరిష్కరించి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు. డ్రిల్లింగ్ వల్ల మట్టి వదులై ఉంటుందని మెట్రో నిర్మాణ అధికారులు అంటున్నారు.

## ఎండిన గోదావరి


- వేసవిలో తాగునీటికి ఇక్కట్లే
- దవళేశ్వరం ఆనకట్ట వద్ద తగ్గిన నీటిమట్టం



**రాజమహేంద్రవరం :** గోదావరి నది పూర్తిగా ఎండి పోయింది. ఈవేసవిలో తాగు నీటి ఇక్కట్లు తప్పవని ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నీటి రాక తగ్గడంతో దవళేవ్వరం ఆనకట్టలో నీటి మట్టాలు తగ్గుతున్నాయి. ఏడాది పొడవునా గల గల పారే గోదావరి ఆహ్లాదం కనుమరుగై పోయింది. పచ్చటి పంట ఆహ్లాదం కనుమరుగై పోయింది. పచ్చటి పంట పొలాలు సాగు నీరు సక్రమంగా అందక బావురు మంటున్నాయి. గోదావరి డెల్టాలో రబీ సీజనులో సుమారు 8.5 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. కాగా, కొద్దిపాటి చివరి భూముల్లో మినహా మిగిలిన డెల్టా ప్రాంతంలో మరి కొద్ది రోజుల్లో పంటలు చేతికందుతాయి. కాగా, మూడు లక్షల ఎకరాల్లో విస్తరించిన ఆక్వాకు నీరందించేందుకు ఉభయ గోదవరి జిల్లాల అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నారు.గోదావరి నదిలో సహజంగా కనిపించే నీటి ఆనవాళ్లు ఈ సారి లేవు. ఇసుక నెర్రెలతో ఎండిన గోదావరి నది తాగునీటి ఎద్దడి సంకేతాలను ఇప్పటి నుంచే ఇస్తోంది. అర కిలోమీటరు దూరం నుంచి ఎటు చూసిన ఎండిన గోదావరి కనిపిస్తోంది. వేసవిలో నీటి విడుదలను నిలిపి వేయడానికి ముందుగానే వేసవి అవసరాల కోసం ఉద్దేశించిన ట్యాంకుల్లో నీటిని నింపుతారని సమాచారం. తాగు నీటి అవసరాలు, పారిశ్రామిక అవసరాల తీర్చడమెలా అనే దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.సీలేరునీటిలోవేసవిగం డాన్నిదాటగలుగుతామనేది అధికారుల ఆలోచనగా తెలుస్తోంది. అయితే రానున్న రోజుల్లో పెరిగే పగటి ఉష్ణోగ్రతలు దాని నుంచి జలాశయాల్లో నిలువ నీరు ఆవిరయ్యే పరిణామాలతో నీటి నిల్వలు పడిపోయే ప్రమాదముందని భావిస్తున్నారు.

## 24 వేల కోట్లతో జాతీయ రహదారి

- 15 నుంచి సర్వే పనులు ప్రారంభం
- దేశంలో 3వ అతిపెద్ద ప్రాజెక్టు
- అమరావతి నుండి అనంతపురం వరకు



**రా.వా.ప్రతినిధి ; (గుంటూరు) :** ప్రతిష్టాత్మకమైన అమరావతి – అనంతపురం జాతీయ రహదారి సర్వే పనులను ఈ నెల 15న తేది నుంచి ప్రారంభించనున్నట్లు ఆర్అండ్‌బి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సుమిత దావ్రా తెలిపారు. గుంటూరు కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణపై అనంతపురం , కర్నూలు, కడప, ప్రకాశం, గుంటూరు జిల్లాల ఆర్అండ్‌బి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరావతి – అనంపురం జాతీయ రహదారి ప్రాజెక్టు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టన్నారు. రూ.24 వేల కోట్లతో కూడుకున్న అతి పెద్ద ప్రాజెక్టని చెప్పారు. ఈప్రాజెక్టు పూర్తి చేయడానికి భూసేకరణ ప్రక్రియ కొంత కష్టతరమైనప్పటికి, 393 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారిలో ఎటువంటి మలుపులు లేకుండా పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. జాతీయ రహదారి అనంతపురం జిల్లాలో 74 కిలోమీటర్లు ఉంటుందని సంబంధించి భూమి సర్వే పనులను పూర్తి చేసిన అనంతరం నోటిఫికేషన్ జారీ చేసి పనులను ప్రారంభించడం జరుతుందన్నారు. ఈ రహదారికి మొత్తం ఎంత భూమి సేకరించాలి, ఆ భూమి ఏ సర్వే నెంబర్‌లో ఉంది, దానిలువఎంతతదితర వివరాలను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు జేసీ క్రితికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో ఈ జాతీయ రహదారి పంట పొలాల మీదుగా పోతుందన్నారు. జిల్లాలో నూజెండ్ల, వినుకొండ , చిలకలూరి పేట , నాదెండ్ల ఫిరంగిపురం, మేడికొండూరు, తాడికొండ, తుళ్ళూరు మొత్తం 8 మండలాలలోని 31 గ్రామాల ద్వారా ఈ రహదారి వెళ్ళుతుందని చెప్పారు. దీనికి గాను 1844.48 హెక్టార్ల భూమి అవసరమౌతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీన నూజెండ్ల నుంచి భూ సేర్వే ప్రారంభించడం జరుగుతుందనిచెప్పారు. 30వతేదీతరువాతనోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నేషల్ హైవేస్ ఛీఫ్ ఇంజనీర్ సుబ్బరాయశర్మ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు దేశంలోని 3వ అతిపెద్ద ప్రాజెక్టని చెప్పారు. రాష్ట్రానికే తలమానికంగా ఉంటుందన్నారు. గెజిల్ నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈజాతీయ రహదారిపై సైక్లింగ్ ట్రాక్, గ్రీన్ ఫీల్డ్ ఉంటాయని చెప్పారు. తొలుత అమరావతి – అనంతపురం జాతీయ రహదారికి సంబంధించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.

# రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్



మాట్లాడుతున్న పాఠశాల కరస్పాండెంట్ మల్లెల శ్రీనాధ్‌చౌదరి



**రా.వా.ప్రతినిధి– అమరావతి :** ప్రపంచం గర్వించదగ్గ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గుర్తింపు పొందారని కృష్ణ జిల్లా పరిషత్ ఛెర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో సాయంత్రం పాఠశాల కరస్పాండెంట్ మల్లెల శ్రీనాధ్‌చౌదరి ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్‌తో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యవంతులు కావాలన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను, సౌకర్యాలను కల్పించిన కరస్పాండెంట్ మల్లెల శ్రీనాధ్‌చౌదరి ఆశయం ఆదర్శనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ అంబేద్కర్ చదువు కోవడం వలననే ప్రపంచ మేధావిగా ఎదిగారన్నారు.ఆర్జేడీ శ్రీనివాసరెడ్డి గేయ రచయిత జయరాజు ప్రసంగించారు. తొలుత పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహానికి అతిథులు పూలమాల వేశారు. ఆనంతరం అబ్దుల్‌కలాం విగ్రహానికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు మల్లెల అనంతపద్మనాభయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. విగ్రాహావిష్కరణలో భాగంగా కళాకారులు ప్రదర్శించిన గేయాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ పి. శివకుమారి, సర్పంచ్ జి. నిర్మలాదేవి,ఏఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జి. చార్వాక, సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, పాఠశాల పాలకమండలి అధ్యక్షుడు శేఖర్‌బాబు పి. సత్యనారాయణ, జి. సుబ్రమణ్యం,సాయిబాబు ,బోధన,సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైర్‌పర్సన్ అనూరాధకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రా.వా ప్రతినిధి–తుళ్ళూరు:** అమరావతి రాయపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గద్దె వెంకటప్పయ్య వారి అధ్యక్షతో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 126 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళాలర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెంటపల్లి నాగమణెమ్మ, వార్డు సభ్యులు, సిబ్బంది, ఎం.పి.టి.సి పెంట్ సాహెబ్ అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


భూత వైద్యంచేయబడును
ఇళ్ళకు అష్టబంధన, అష్టదిగ్బంధన చేయబడును
అన్ని దోషములకు శాంతి చేసి ఎలాంటి గ్రహాలకైన
శక్తివంతమైన తావిత్తులు ఇవ్వబడును.
అరబ్బిక్ నజర్ బంద్ తావిత్తులు ఇవ్వబడును.
అడ్రస్ : పఠాన్ హుస్సేన్ ఖాన్ (ఆమిలే కామిల్)
రాయపూడి (పోస్ట్), తుళ్ళూరు (మండలం), గుంటూరు (జిల్లా)
ఫోన్ నెం. 93473 75766





శ్రీ కల్కి అందరివారు
ఎం.బేగ్
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హా హా 1 లా ఇలాహ
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
8143307812
ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్ళాలనే ఆకాంక్షిస్తూ.


# ప్రపంచ శాంతికి క్రీస్తు మార్గమే శరణ్యం



క్రైస్తవ్యం ఏమి చెబుతుందంటే మానవుడు పుట్టుకతో పాపి అని అంటే పాపపు పనులు చేస్తారని, పాపం అంటే ఏమిటి ? ఒక మనిషికి వ్యతిరేకంగా మరొ మనిషి వ్యవహరించడం, ప్రకృతికి విరుద్దంగా, చెట్లకు, పశుపక్ష్యాదాలకు, యావత్ భూగోళానికి వ్యతిరేకంగా వ్యవహరించడం..యుద్ధాలను ఉగ్రవాదాన్ని ప్రేరేపించడం...ఈ రోజు సర్వమానవాళి ఉగ్రవాద కోరల్లో చిక్కుకొని అభద్రతలో ఉంది. అమెరికా సిరియాపై దాడి చేయడం, ఉత్తరకొరియాపై కారాలు మిరియాలు నూరుతుండగా, రష్యా అందుకు వ్యతిరేకంగా ఉంది. రష్యాను అడ్డుకోవాలని తన మిత్రదేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్‌లను కోరుతోంతి. ఇదే జరిగితే మూడో ప్రపంచ యుద్ధానికి రంగం సిద్ధమైనట్లే.. అలాగే చైనా,భారత్‌కు వ్యతిరేకంగా ఉంది, అదేసమయంలో పాక్ కూడా.. భారత్‌కు చెందిన నౌకాదళాధిపతి ని పాక్ ప్రభుత్వం రా (రీసెర్చ్ అండ్ ఎనాలసిస్) కు చెందిన వ్యక్తిగా తన దేశంలో అస్థిరత్వాన్ని పెంచడానికి ప్రయత్నించాడని కులభూషణ్ జాదవ్‌ను ఉరితీతకు ఆదేశించడం రెండు దేశాల మధ్య ఘర్షణవాతావరణాన్ని మరింత పెంచుతోంది. వీటన్నింటికీ ఒకే ఒక పరిష్కార మార్గం ఏసు క్రీస్తు చూపిన ప్రేమ మార్గం.

నిజానికి దేవుడు ఒకరికి ఒకరు తోడుగా ఉండటం కోసం, ఒకరికొకరు సహాయ సహకారాలు అందిచుకుంటూ అభివృద్ధి చెందాలని భావించాడు. అందుకే మనిషికి అవసరమైన ప్రకృతిని ఇచ్చి అన్ని ఉపయోగించు కోమన్నాడు. అయితే మనిషి దురాలోచనతో డబ్బుకోసం వేలం వెర్రిగా ప్రకృతిని, సాటి మనిషిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాడు. భూమి, గాలి , నీరు, అందరికీ సమానమే అయినా కొన్ని వర్గాలు వాటిని తమ గుప్పిట్లో పెట్టుకొని సాటి మనుష్యుల్ని పశువుల కన్నా హీనంగా చూస్తున్నాయి ఏసుక్రీస్తు పుట్టినప్పుడు కూడా ఇదే పరిస్థితి నెలకొంది. పేదవారు ఆకలితో అలమటించగా, వారిపై నాణేలు విసిరిన శాస్త్రులు పేద,బిక్కీ ఆడబ్బుకోసం అర్రులు చాస్తూ ఒకరిపై ఒకరు పడి నాణేలను ఏరుకునేవారు. ఈ ఘటనలో అనేకమంది తొక్కిసలాట జరిగి చనిపోతుంటే ... ధనవంతులు దీన్ని ఒక క్రీడగా భావించి వినోదించేవారు. ఇప్పుడుకూడా ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. డబ్బు ఉన్నవారి వద్దే మరింత డబ్బు పోగవుతూ ఉండగా, పేదవాడు మరింత పేద అవుతున్నాడు. ఇది దేవునికి వ్యతిరేకం మానవ అభివృద్ధికి వ్యతిరేకం, మానవాళికి వ్యతిరేకం.. సాటి సోదరుడిపై అసూయ, ద్వేషం పెంచుకోవడం, ఒక వర్గాన్ని లేదా కులాన్ని అణచివేతకు పాల్పడటం ఇదంతా పాపమే.. ఇంకా చెప్పాలంటే మన ఎదురింటి, లేదా పక్కింటి వారి వస్తువులను కోరుకోవడం కూడా.. ఇలాంటి జీవితం కాకుండా సమాజమంతా ఒకరికోసం ఒకరు జీవించేలా చేయడమే.. ఏసుక్రీస్తు ఉద్దేశ్యం అందుకే నరావతారుడిగా ఈ భూమిపై అవతరించిన సర్వోన్నతుడు ఎలా బ్రతకాలి, మనకు కష్టాల వచ్చినప్పుడు సంయమనంగా ఎలా వ్యవహరించాలి... అనేది ఆయన మనకు నేర్పారు. ఆహారలేమిలో కూడా ఒకరికి ఒకరు పంచుకుంటూ పోతే ఎంత మిగులుతుందిలాంటి విషయం కొండమీద ఆకలిగొన్న ఐదువేల మందికి రెండు చేపలు, ఐదురొట్టెలు పంచిగా మిగిలిన ముక్కలు 12 గంపలకు ఎత్తారనడం ఇక్కడ మాయలు మంత్రాలు జరిగాయన్న అర్ధంతో కాదు.. మనం నిస్వార్ధంగా పంచుకుంటూ పోతే మిగులుతుందిగాని తరుగు ఉండదని చెప్పడం, దానిలో అనందం ఉంటుందని గుర్తుచేయడానికి సాదృశ్యం.

ఆయన పాపులను ఆయన శిక్షించదలచుకోలేదు.. మనుష్యులందరినీ ఆయన ఎంతగానో ప్రేమించాడు.. అందుకే వారి కోసం తానే బలియాగం కావడానికి నిశ్చయించుకున్నారు. ఈ ప్రక్రియను భారతీయ వేదాల్లో కూడా పేర్కొన్నాయి. తాండియా బ్రహ్మణము నందు సంస్కృత భాషలో ప్రజాపతి: ర్ధేవేభ్య ఆత్మానాం యజ్ఞం కృతాప్రాయశ్చిత్ అనగా దేవుడే మన పాపములకోసం ప్రాయశ్చిత్తం నిర్వహించి మనలను విడిపించును అని చెబుతున్నాయి.

**సర్వపాప పరిహారో రక్షప్రోక్షణ మావశ్యకం**
**తద్రక్తం పరమాత్మే పుణ్యదాన బలియాగం**

ఈ భూగోళంలోని మనుష్యులందరి పాపం కోసం రక్తాన్ని చిందించాల్సిందే.. ఆ రక్తం పరిశుద్ధుడు,పరమాత్ముడు అయి ఉండాలి. మనుష్యుల మీద కేవలం ప్రేమతో దానంగా ఇచ్చివేయగలగాలని మన వేదాలే చెబుతున్నాయి.

చతురస్రాకారంగా ఉన్న చెరువు నుంచి నీళ్లు తెచ్చుకోవడానికి ఎవరికి వీలయిన వైపు వాళ్లు వెళుతుంటారు. అయితే అందరూ తాగే నీళ్లు ఒకటే.. ఎంతో మేధోసంపన్నుడైన మనిషి దాన్ని గుర్తించకుండా సాటి సోదరులను మాటలతోనూ, చేష్టలతోనూ హింసించడం సరికాదు. మన పాపాలన్నీ ఏసుప్రభుని రక్తంలో కడుక్కొని, సోదరప్రేమతో మనమంతా సుఖసంతోషాలతో ఉండాలని ఏసు సిలువ మరణాన్ని పొందారు. మన హృదయాలు, ప్రేమ, సంతోషం, సమాధానంతో నిండినప్పుడు ఆ ఆనందానికి ఈ ప్రపంచంలో ఏదీ సరిరాదు దాన్నే స్వర్గం అంటారు. అలాగే క్రోధం, అసూయ, ద్వేషం నిండినప్పుడు హృదయం రగిలిపోతూ ఉంటుంది, అదే నరకం...మన దేవదేవుడు స్వర్గాన్ని మనముందు ఉంచి ఆయన ఊర్ధ్వ తలానికి ఎగసిపోయారు. ఈ ఏడాది ఈస్టర్ నుంచైనా మనమంతా దారితప్పి తిరగకుండా, ప్రేమానురాగాలతో సమాధానం కలిగి ఉందాం...ప్రపంచశాంతికి మనమంతా సహకరిద్దాం.. మీ అందరికీ ఈస్టర్ దీవెనలు ...

– రోజ్‌మేరీ

# దళారులను నమ్మి మోసపోవద్దు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చినరాజప్ప



**రా.వాప్రతినిధి, కోనసీమ–జిఎన్.రావ్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఉప్పలగుప్తం మండలం పెదగాడవిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం వద్ద రబీలో జిల్లాలో మొదటిసారిగా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించే ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించేందుకు రైతుల నుండి ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి అన్నారు. ఈ రబీలో దళారులను నమ్మి మోసపోకుండా రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని సూచించారు. అధికారులు కూడా రైతులకు ఏవిధమైన ఇబ్బందులు కలిగించకుండా వారి నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఆయా కేంద్రాల వద్ద తనిఖీ సిబ్బందిని ఏర్పాటుచేసి రైతులకు సహకారం అందించాలని సూచించారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ ఏ.కృష్ణారావు మాట్లాడుతూ రబీలో జిల్లాలో 1లక్షా 62వేల 725 హెక్టార్లలో వరి సాగు చేయడం జరిగిందని, దీని ద్వారా 13లక్షల 72వేల 992 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుదని అంచానవేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 278 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ సంవత్సరం వీటి ద్వారా 10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నది లక్ష్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా సాధారణ రకం ధాన్యం 100 కేజీలు రూ.1470, అదే 75 కేజీలు బస్తా రూ.1102.50కు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు. 1010 రకం ధాన్యం గ్రేడ్–ఏగాను, బొండాలు, స్వర్ణ, సాధారణ రకంగాను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో కొత్తగా 1156 రకం సాగు చేయడం జరిగిందని దీనిని గ్రేడ్–ఏగా కొనుగోలుచేస్తున్నామని అన్నారు. గత సంవత్సరం ఖరీఫ్‌లో 283 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి జిల్లాలో 6లక్షల 68వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు శాంపిల్స్‌తో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ, పట్టీదారు పాస్‌బుక్ నకళ్ల కాపీలను తీసుకురావాలని, లేనియెడల వీఆర్‌వో ద్వారా సాగు ధృవీకరణ పత్రం తీసుకుని రావాలని తెలియజేశారు. ధాన్యం రవాణాకు రైతులు ఏవిధమైన నగదు చెల్లించవలసిన అవసరం లేదని, ప్రభుత్వం క్వింటాలుకు రూ.20 రవాణా చార్జీలుగా చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఆర్డీవొ జి.గణేష్‌కుమార్, ఉప్పలగుప్తం, అయినవిల్లి జడ్పిటిసిలు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, గంగుమళ్ళ కాశీఅన్నపూర్ణ, ఉప్పగుప్తం ఎంపిపి శిరంగు సత్తిరాజు, మండల టిడిపి అధ్యక్షులు నిమ్మకాయల చెల్లయ్యానాయుడు, జిల్లా రైసు మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంబటి రామకృష్ణారెడ్డి, కళా వెంకట్రావు, పిఎసిఎస్ అధ్యక్షులు గోకరకొండ విజయరామారావు, ఉప్పలగుప్తం తహసీల్దార్ ఎస్.సుబ్బారావు, గొల్లవిల్లి సొసైటీ అధ్యక్షులు గొలకోటి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పోలీసు ఉద్యోగాలు ఖాళీ

**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లో పోలీసు ఉద్యోగాల ఖాళీలు 50 శాతానికి చేరుకున్నాయి. జాతీయ సగటు 24 శాతంగా ఉంది. కేంద్ర పాలిత ప్రాంతాలు, అన్ని రాష్ట్రాల్లో మొత్తం మంజూరైన పోస్టులు 22,80,691. వీటిలో 5,49,025 లేదా 24.02 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని 21 కోట్ల మంది జనాభాకు 3.63 లక్షల పోస్టులు మంజూరవగా కేవలం 1.81 లక్షల పోలీసులు మాత్రమే పని చేస్తున్నారు. ఇక జాతీయ నేరఋరికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) వివరాల ప్రకారం శాంతి భద్రతల్లో అత్యంత దారుణమైన రాష్ట్రంగా యూపీ ఉంది. 2015లో రాష్ట్రంలో లక్ష మంది జనాభాకు 1,239 కేసులు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్ బాటనే కర్ణాటక అనుసరిస్తోంది. ఆ రాష్ట్రంలో మొత్తం 35 శాతం పోలీసు ఉద్యోగాలు కొరత ఉంది. కర్ణాటకలో 1,10,210 పోలీసు ఉద్యోగాలు మంజూరు కాగా 39,276 ఉద్యోగాల ఖాళీలున్నాయి. పశ్చిమ బెంగాల్ సివిల్, సాయుధ పోలీసు బలగాలకు సంబంధించి సుమారు 33శాతం ఖాళీలున్నాయి. రాష్ట్రంలో 1,01,482 పోలీసు పోస్టులు మంజూరు కాగా 33,630 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. ఇక వామపక్ష తీవ్రవాద బాధిత రాష్ట్రాలతోపాటు జార్ఖండ్, తెలంగాణల్లో 26 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బీహార్(23.9), ఒడిశా(16.23), ఆంధ్రప్రదేశ్(61.2), చత్తీస్‌గడ్(51.84 శాతం) పోలీసులు ఉద్యోగాలు భర్తీ కావాల్సి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈశ్యాన రాష్ట్రాలైన మిజోరంలో 2,828(25.1) శాతం పోలీసు ఉద్యోగాల కొరత నెలకొంది. మొత్తం ఇక్కడ 11,263 పోస్టులు మంజూరయ్యాయి. అయితే మణిపూర్‌లో 32,078 మంజూరుకుగాను 6,932 పోస్టులు(21.6) శాతం భర్తీ కావాలి. మేఘాలయలో 16 శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 12,764 పోస్టుల మంజూరుకుగాను 1,841 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. అస్సాంలో 53,400కుగాను 7,916(14 శాతానికి)పైగా పోస్టులు, త్రిపురంలో 27,448కిగాను 3,430 పోస్టులు ఇంకా భర్తీ కావాల్సి ఉంది. ఇదిలా ఉండగా,నాగాలాండ్‌లో 21,574 పోస్టులకుగాను 22,264 మంది 690 పోస్టులు అధికంగా భర్తీ అయినట్లు అధికారులు వివరించారు. దక్షిణాది రాష్ట్రాల విషయానికొస్తే, కేరళలో 6,62(10.9)శాతం కొరత నెలకొనగా, గుజరాత్‌లో 1,03,047 మంజూరుకుగాను 32,556 పోస్టులకు 19,305, మహారాష్ట్రలో 1,91,143కుగాను 15,099 పోస్టులు, మధ్యప్రదేశ్‌లో మంజూరైన 22,736 పోస్టులకుగాను 22,736 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అలాగే చండీగడ్ 852, అండమాన్ నికోబార్ దీవులు 556 లక్షద్వీప్ 66, పుదుచ్చేరి 862 పోలీసు ఉద్యోగాల కొరతను ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వం రైతులను భయపెడుతోంది





**రావాప్రతినిధి, లింగాయపాలెం :** రైతుల భూముల్లో ప్రభుత్వం రాజధాని నిర్మాణం చేపట్టడం ఒక కుట్రని లింగాయపాలెంకు చెందిన రైతు అనుమోలు గాంధీ విమర్శించారు. ఏ ఊరిలోనూ గ్రామసభ జరపకుండా, పంటనష్టాన్ని, సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకోకుండా, మా పొలాలను చట్టప్రకారం ప్రభుత్వం తీసుకోకుండా స్విస్ ఛాంలెజ్ టెండరు కెళ్లడం ప్రభుత్వ దుందుడుకుతనానికి అద్దం పడుతోందన్నారు. ఈ విషయాన్ని ఈనెల 6న సభలో చర్చించినందుకే తమపై కక్షకట్టి, మూడ్రోజుల క్రితం మిట్టమధ్యాహ్నం సీఆర్‌డీఏ ద్వారా ప్రొక్లైయినర్లను పంపి 10 తాడి చెట్లు పడవేశారన్నారు. దీంతో కందపంటకు నష్టం జరిగిందన్నారు. దాదాపు 200 ఏళ్ల నుంచి వాటిని తామెంతో ప్రేమగా పెంచుకుంటున్న తాటి చెట్లను తీయవలసిన అగత్యం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. మరో 20 రోజుల్లో పంట చేతికొస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తుండగా ప్రభుత్వం ఇటువంటి చర్యలకు దిగడం దారుణమన్నారు. ప్రభుత్వం మొదటి నుంచి రైతులతో ఘర్షణవాతావరణాన్ని సృష్టిస్తుందని, రాజధానికి భూములివ్వని వారిని అనేక విధాలుగా వేధించిందని, పొలాల్లో కరెంటు వైర్లు కట్‌చేసి, మోటార్లు తగలబెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మానసికంగా దెబ్బతీసేందుకే సీఆర్‌డీఏ అధికారులు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారన్నారు. అయితే దేనికీ వెరవమని ఈ ఘటనపై చట్టపరంగా ముందుకెళతామని గాంధీ స్పష్టం చేశారు. సీఆర్‌డీఏ ఏమీ తెలియనట్లుగా అంతాప్రోక్లైన్ వాళ్లే చేసినట్లుగా నటిస్తోంది. కాని, రాజకీయ నాయకులు, ప్రభుత్వం కలసి చేసిన ఘటన ఇది.. దీనిపై విచారణ జరపాలని రైతు అనుమోలు గాంధీ డిమాండ్ చేస్తున్నారు.

**అనుమోలు గాంధీ**




ఎస్. మస్తాన్ వలీ
సెల్ : 9246167248
9966487226
ఎస్.కె. మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
Opp. UC Tea సెంటర్, సోల్‌వెంట్ రోడ్డు, సనత్ నగర్, విజయవాడ - 520 007.



రాజధాని వార్తలు ప్రకటనలు
గృహాము * ప్లాట్లు * మిషనరీ * వివాహాలు * కొనుగోళ్ళు * అమ్మకాలు * విద్య * ఉద్యోగం * ఉపాధి
ప్రకటనలు కేవలం రూ.500/- మాత్రమే
నూతన, పాత వాహనములు, భవనములు కొనుగోలు చేయాలన్నా విక్రయించాలన్నా ప్రకటనలు ఇచ్చి ఎక్కువ ప్రయోజనాన్ని పొందండి
రాజధాని అమరావతి ప్రాంతం
94406 62699,96768 44442, ఇ-మెయిల్ : info@rajadhanivartalu.com
ప్రకటనదారు చెపుతున్న లేదా చేసుకున్న క్లైమములతో రాజధాని వార్తలు పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు.


Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan, Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18